# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | ఆదివారం | 17-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:147 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## బీసీ రిజర్వేషన్ల విషయంలో తగ్గేదే లేదు

హైదరాబాద్: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించానని శనివారం టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మీడియా సమావేశంలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని పేర్కొన్నారు.




### పోలవరం ప్రాజెక్టుకు పోటెత్తిన

# గోదావరి వరద

- వరద పోటుకు మళ్లీ దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్ట్ ఎగువ కాఫర్ డ్యాం
- గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు
- వరద తాకిడికి దెబ్బతిన్న ఎగువ కాఫర్ డ్యాం



ఆగస్టు16,(నిజం చెపుతాం) ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును వరదలు మరోసారి దెబ్బతీశాయి. గత పది రోజులుగా ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద నీరు పోటెత్తడంతో ప్రాజెక్టులోని ఎగువ కాఫర్ డ్యాం పాక్షికంగా దెబ్బతిన్నట్టు తెలుస్తోంది. వరద ఉద్ధృతికి కాఫర్ డ్యాంలో కొంత భాగం కోతకు గురైనట్లు సమాచారం.వివరాల్లోకి వెళితే, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి నదికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. ఈ తీవ్రమైన ప్రవాహం కారణంగా ఎగువ కాఫర్ డ్యాంకు సుమారు 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతులో డ్యామేజ్ జరిగినట్టు తెలుస్తోంది.కాగా, పోలవరం ఎగువ కాఫర్ డ్యాం దెబ్బతినడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2022 ఆగస్టు నెలలో వచ్చిన భారీ వరదలకు కూడా ఇదే తరహాలో డ్యాంకు నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ అదే సమస్య పునరావృతం కావడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో రిపేర్లు చేపట్టినట్టు అధికారులు తెలిపారు.

### ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను

# సిద్ధంగా ఉంచాలి

**తెలంగాణకు భారీ వర్ష సూచన.. అధికారులకు రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు**

- పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం
- జలాశయాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని సూచన
- వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలి



హైదరాబాద్,ఆగస్టు16,(నిజం చెపుతాం) తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిఆదేశించారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వాతావరణ శాఖ అందించిన సమాచారం మేరకు, 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని తెలిపారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించారని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. తాజా పరిస్థితులపై అధికారులతో మాట్లాడినప్పుడు ముఖ్యమంత్రి పలు కీలక సూచనలు చేశారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉంటూ, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని సూచించారు.

### పోలవరంను 'కూలవరం' అనే

# దమ్ముందా?

**కాళేశ్వరంను 'కూలేశ్వరం' అన్నారు : కేటీఆర్**

- మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అన్నారని కేటీఆర్ మండిపాటు
- పోలవరం కాఫర్ డ్యాం రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏ మౌనంగా ఉందని విమర్శ
- ఇది కేసీఆర్ పై బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న కుట్ర అని ఆరోపణ



హైదరాబాద్,ఆగస్టు16,(నిజం చెపుతాం కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు దెబ్బతింటే 'కూలేశ్వరం' అంటూ విమర్శలు గుప్పించిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు, ఇప్పుడు రెండోసారి కాఫర్ డ్యామ్ కొట్టుకుపోయిన పోలవరం ప్రాజెక్టును 'కూలవరం' అని నిందించే ధైర్యం ఉందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడిగడ్డ వద్ద చిన్న సమస్య తలెత్తగానే, 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను రంగంలోకి దించి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు.

### సూపర్ సిక్స్...

# సూపర్ ఫ్లాప్

- సీఎం చంద్రబాబు ప్రజలను ఘోరంగా మోసం చేశారని షర్మిల ఆరోపణ
- ఏడాది పాలనలో హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని ధ్వజం
- ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, మహిళలకు సాయం హామీలు గాలికి



అమరావతి,ఆగస్టు16,(నిజం చెపుతాం) ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎన్నికల ముందు ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన 'సూపర్ సిక్స్' పథకాలు 'సూపర్ ఫ్లాప్' అయ్యాయని, ఇది ప్రజలను ఘరానా మోసం చేయడమేనని ఆమె ధ్వజమెత్తారు.

### నాగార్జున సాగర్‌కు పోటెత్తిన

# పర్యాటకులు

- సుందర దృశ్యాలను చూసేందుకు తరలివస్తున్న పర్యాటకులు..
- ఏపీ.. తెలంగాణ ప్రాంతాల నుంచి భారీ సంఖ్యలో పర్యాటకులు..
- శనివారం కావడంతో హైదరాబాద్ నుండి సందర్శకులు.



నాగార్జునసాగర్ (నిజం చెపుతాం) నాగార్జున సాగర్‌కు శనివారం పర్యాటకులు పోటెత్తారు. గత వారం రోజులుగా సాగర్ అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. 16 గేట్ల ద్వారా కిందికి దూకుతున్న నీటి పరవళ్లను చూసేందుకు జనం క్యూ కడుతున్నారు. దీంతో సాగర్ దగ్గర కిలోమీటర్‌కు పైగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. నాగార్జునసాగర్ డ్యామ్ 16 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తుండడంతో కృష్ణమ్మ అందాలను వీక్షించడానికి పర్యాటకులు పోటెత్తారు. శనివారం విద్యాసంస్థలకు సెలవు కావడంతో లక్ష మందికిపైనే తరలివచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.

### రేవంత్ రెడ్డి చదివింది

# చంద్రబాబు స్క్రిప్టే

**సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి ఆగ్రహం**

- చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టునే రేవంత్ చదువుతున్నారని ఆరోపణ
- బనకచర్ల కుట్రకు అనుకూలంగా సీఎం వ్యాఖ్యలు
- గోదావరి జలాలపై మరో ప్రాజెక్టు కట్టేందుకు యత్నం
- తెలంగాణ ప్రయోజనాలను దెబ్బతీస్తున్నారని విమర్శ




హైదరాబాద్,ఆగస్టు16,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి సొంత ఆలోచనలతో మాట్లాడటం లేదని, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాసిచ్చిన స్క్రిప్టును యథాతథంగా చదువుతున్నారని ఆయన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి వ్యాఖ్యలు తెలంగాణ ప్రయోజనాలకు గండి కొట్టేలా ఉన్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్‌లో బీజేపీ

# కోవర్టులు

- ప్యాకేజీ తీసుకుని స్క్రిప్ట్ చదువుతారంటూ జగ్గారెడ్డి తీవ్ర ఆరోపణ
- ప్రతి పార్టీలోనూ కోవర్టులు ఉండటం సహజమని వ్యాఖ్య



హైదరాబాద్,ఆగస్టు16,(నిజం చెపుతాం) తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సొంత పార్టీలోనే బీజేపీ కోవర్టులు ఉన్నారంటూ సంచలన ఆరోపణలు చేయడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొందరు నేతలు ప్యాకేజీలు తీసుకుని, ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్‌ను చదువుతున్నారని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

### ఆదిలాబాద్‌ను ముంచెత్తిన

# కుండపోత వాన..

**పొంగిపొర్లిన వాగులు... నిలిచిన రాకపోకలు**

- ప్రాజెక్టుల అన్ని గేట్లు ఎత్తి నీటి విడుదల
- వరదల్లో చిక్కుకున్న ఆరుగురి ప్రాణాలను రక్షించేలా చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ
- వరద ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రి..



ఆదిలాబాద్ : వరుణుడి ప్రతాపానికి ఆదిలాబాద్ నీట మునిగింది. జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల్లో కురిసిన కుండపోత వానతో పలు కాలనీలు, గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. శనివారం ఉదయం ఉరుములు మెరుపులు ఈదురుగాల్లతో గంటపాటు ఏకధాటిగా దంచి కొట్టిన వానతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది.జిల్లా కేంద్రంలోని పలు లోతట్టు ప్రాంతాలతో పాటు కాలనీలు, ప్రధాన రోడ్లు నీట మునిగాయి. ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కారణంగా గుడిహత్నూర్ మండలం సీతగొంది గ్రామంలో ఓ ఇంటిలో గాయక్వాడ్ గణేష్ కుటుంబంలోని సభ్యులు ఆరుగురు చిక్కుకున్నారు.

### జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ

# జెండా ఎగురవేయాలి

- పార్టీ గెలుపు కోసం తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని పిలుపు
- అభ్యర్థి ఎవరైనా పార్టీ విజయం కోసం కృషి చేయాలన్న మంత్రులు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ఎర్రగడ్డ ముఖ్య నేతలతో మంత్రుల సమావేశం




హైదరాబాద్,ఆగస్టు16,(నిజం చెపుతాం) జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. నియోజకవర్గం పరిధిలోని ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావులు మాట్లాడుతూ, నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం పార్టీ శ్రేణులు తగిన విధంగా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

# రైతును రాజు చేయడం కోసమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- సంక్షేమమే మా హృదయం..!**
**- అభివృద్ధియే మా లక్ష్యంశా!!**
**- ప్రజలే మా శక్తి...!!!**
**- ప్రగతియే మా మార్గం...!!!!!**
**- శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్**





డిండి ఆగస్టు 16, (నిజంచెపుతాం):డిండిమండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు వద్ద గంగా హారతి కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్న దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అనంతరం డిండి రిజర్వాయర్ నుండి ఆయకట్టు ద్వారా చందంపేట, నేరేడుగొమ్ము మండలాల చెరువులు, కుంటలు నింపుట కొరకు డిండి మండలంలోని కామేపల్లి స్టేజ్ వద్ద అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి నీటిని విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు డిండి రిజర్వాయర్ నిండడంతో ఈ నీటిని విడుదల చేశారు. ప్రజా ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు.రైతు కష్టానికి రుణమాఫీతో ఊరట ఇచ్చాం. ఎకరానికి పన్నెండు వేల పెట్టుబడి సాయం.రైతు భరోసా'తో పంట పొలాలు పచ్చగా మెరిశాయి.ప్రతి పేదవాడి కల %-% సొంత ఇల్లు,'ఇందిరమ్మ ఇళ్లు'తో నిజమైంది.సన్న బియ్యంతో ప్రతి గడపలో సంతోషం,ఆత్మగౌరవంతో జీవితం.సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి,పంట పొలాలకు నీటి ప్రవాహం తీసుకోవస్తాం.పూర్వకాలం నుండి వస్తున్న ఆచారాలను, సంప్రదాయాలనుకాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు డివిఆర్, రుక్మారెడ్డి, తూము బుచ్చిరెడ్డి బొడ్డేపల్లి వెంకటరమణ, అబ్దుల్ కలీం, కాశన్న, బాద ముని శ్రీనివాస్ గౌడ్, పోషాలు, బుష్పక వెంకటయ్య, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య నాయకులు,వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అమరులను యాదిచేసి హక్కుల కోసం పోరాడుదాం

**- గీత కార్మిక సంఘం**



ఆలేరు, ఆగస్టు 16 (నిజం చెపుతాం)రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆగస్టు 2 నుండి 18 వరకు జరుగుతున్న అమరుల యాదిలో గీతన్నల చైతన్య సభలలో భాగంగా ఆలేరు మండల కేంద్రంలోని గౌడ సంఘం ఆవరణలో గీతకార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా గీత కార్మిక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన సూదగాని ఎట్టయ్య, మొరిగాడి యాదగిరి,బండి బాలరాజుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర కమిటీ సభ్యుడు దూపటి వెంకటేష్,మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మొరిగాడి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ అమరులను యాదిచేసి వారి స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడుదాం అని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం గీతకార్మికుల సమస్యలను నిర్లక్ష్యంగా చూస్తోందని,వృత్తి చేస్తూ మరణించిన 710 మంది గీతకార్మికుల కుటుంబాలకు ఇవ్వాల్సిన రూ.12 కోట్లు ఎక్స్‌గ్రేషియో నిధులు ఇప్పటికీ విడుదల కాలేదని విమర్శించారు.మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు 18 నెలలు గడిచినా అమలు కాలేదని పేర్కొన్నారు.ప్రతి గీతకార్మికుడికి కాటమయ్య రక్షణ కవచాలు ఇవ్వాలి,పెన్షన్‌ను రూ.5000 కు పెంచాలి,మోపెడ్‌లు అందించాలి అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి,కార్యదర్శి మిట్ట శంకరయ్య,సూదగాని సత్యరాజయ్య,నల్లమాస తులసయ్య,బొమ్మకంటి లక్ష్మీనారాయణ,మొరిగాడి అశోక్,గణగాని మల్లేశం,పల్లె రాజాలు,మొరిగాడి అంజయ్య,బైరి మహేందర్,ఘనగాని రాజు,బైరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షపు నీటిలో మునిగిన బాలికల రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్




**- అందరిని కడుపులో పెట్టి చేసుకుంటా అధ్యర్య పడొద్దు ఎమ్మెల్యే అనిల్ జాధవ్**

ఇచ్చోడ ఆగస్టు 16,(నిజం చెపుతాం) భారీ వర్ష కారణంగా ఇచ్చొడ మండల కేంద్రంలో గల బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో వర్షపు నీరు వచ్చిందని ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి రాగానే భారీ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తక్షణమే పాఠశాలకు చేరి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడ ఇబ్బందులు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకురావాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికప్పుడు పరిస్థితులను తనకు అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రీతం రెడ్డి, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు నేను కృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వాసాలమర్రిలో ఈనెల 21న పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన



రాతుర్కపల్లి, ఆగస్టు 16(నిజం చెపుతాం ) : తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో ఈనెల 21న పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు విగ్రహ దాత కోల సుగుణమ్మ ఆంజనేయులు తెలిపారు..ఈనెల 21న ఉదయం స్థాపిత దేవత హవనం ,మూల మంత్ర జపం ,కుంబాభిషేకం ,గర్త సంస్కారం అనంతరం శ్రీ పాండురంగ ఆశ్రమ వేద పండితులచే యంత్ర ప్రతిష్టా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు .అనంతరం దృక్పలి, పూర్ణాహుతి, బృత్విక్ సన్మానం, బ్రాహ్మణ ఆశీర్వచనం ,అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25 అడుగుల పంచముఖి హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి ముఖ్య అతిథిగా హనుమాన్ దీక్ష పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ దుర్గాప్రసాద్ స్వామీజీ హాజరవుతున్నారని తెలిపారు.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# నిర్మల్ జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 16(నిజం చెపుతాం)జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం, స్వర్ణ ప్రాజెక్టుల పరిసరాలకు ఎవరూ వెళ్లరాదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. నదీ పరివాహక ప్రాంతాలు, వాగులు, లోతట్టు ప్రదేశాలకు ఎవరూ వెళ్లవద్దని, ముఖ్యంగా పశువుల కాపరులు తమ పశువులను నది%-%వాగుల దారుల్లోకి తీసుకెళ్లకూడదని కలెక్టర్ సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు రకణలో భాగంగా అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కడెం, స్వర్ణ ప్రాజెక్ట్ గేట్లు ఎత్తిన నేపథ్యంలో దిగువ గ్రామాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని స్పష్టం చేశారు. నదీ పరివాహక ప్రాంతాల్లోకి చేపలు పట్టేవారు, రైతులు, ఇతరులు వెళ్లకూడదని హెచ్చరించారు. జిల్లా యంత్రాంగం 24 గంటలు అప్రమత్తంగా ఉందని, ఎన్ డి ఆర్ ఎఫ్ టీంలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్ 91005 77132 ను సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.ా

# ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుక

**- : దైద రవీందర్**



నకిరేకల్ ఆగస్టు 16( నిజం చెపుతాం ) నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని కృష్ణాష్టమి సందర్భంగా నగరికల్ నియోజకవర్గ యాదవ సంఘం ఆహ్వానం మేరకు శోభాయాత్రలో పాల్గొని దర్శించుకుని ఆయన గొప్పతనాన్ని గురించి ప్రసంగించిన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ ఈ కార్యక్రమంలో సోదరీ సోదరీమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఘనంగా మాజి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



తుర్కపల్లి, ఆగస్టు 16(నిజం చెపుతాం) : తుర్కపల్లి బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు మాజీ శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి,పాక్స్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి,మాజీ ఎంపీపీ భూక్య సుశీల రవి నాయక్,శాగర్ల పరమేష్ యాదవ్,పలుగుల నవీన్,పొగుల ఆంజనేయులు,హరి నాయక్,జాలిగం కృష్ణ,భాస్కర్,యాకుబ్,శీత రాజు,చంద్రమౌళి, వెంకటేష్, రహమత్,సురేష్,మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షంతో స్తంభించిన జన జీవనం



**- ఉప్పొంగిన వాగు వంకలు**
**- తడిసి ముద్దమైన పల్లెలు**
**- రికార్డు స్థాయి లో 14 %షెం% వర్షం**
**- అతలాకుతలం అయిన జనజీవనం**
**- నీట మునిగిన పంట పొలాలు**
**- పలు కాలనీల్లోకి చేరిన వరద నీరు**

తలమడుగు ఆగస్టు 16( నిజం చెపుతాం ప్రతినిధి ): మండల వ్యాప్తంగా 14 సెంటిమిటర్ల భారీ వర్షం నమోదు అయ్యింది మండల కేంద్రం తో పాటు అన్ని గ్రామాల్లో జన జీవనం స్తంభించింది వాగులు వంకలు పొంగి పోర్లయి భారీ వర్షానికి పలు గ్రామాల్లోని కాలనీలలో వర్షం నీరు చేరడం తో ప్రజలు ఇబ్బందులకు గురి అయ్యారు తలమడుగు నుండి ఝరి కప్పరదేవి



వెళ్లే మార్గం లోని రైల్వే అండర్ బ్రిడ్జ్ వాల్ కూలింది దాంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది పడ్డారు

**నీట మునిగిన పంట పొలాలు...**

ఎడా తెరిపి లేని వర్షం వల్ల వాగులు పొంగడం తో పలు గ్రామాల్లోని పంట పొలాలు నీట మునిగియి ముఖ్యం గా పత్తి చేనులలో నీరు నిలవడం తో పంట పూర్తిగా దెబ్బతింది ఇప్పటి వరకు పడిన కష్టం శ్రమ వృధా అయ్యిందని అప్పు తెచ్చి మరి పెట్టుబడి పెట్టిన పత్తి ఇప్పుడు చేతికి వస్తుందో లేదో అని బెంగ పడుతున్నారు అధికారులు సర్వే చేసి వర్షం వల్ల దెబ్బతిన్న పంటలకు ఆర్థిక సహాయం చెయ్యాలని మండలం లోని పలువురు రైతులు వేడుకుంటున్నారు

**పలు కాలనీల్లోకి వరద నీరు...**

స్థానిక తలమడుగు మండల కేంద్రంలోని చర్చి కాలనీ భారీ వర్షం తో పూర్తిగా వరద నీరు తో నిండి పోయింది ఇళ్ల ల్లోకి నీరు చేరడం తో కట్టు కట్టు బట్టలతో ఇళ్లు విడిచి తమకు తెలిసిన వారి ఇళ్ల ల్లోకి వెళ్లి తల దాచుకున్నారు ఇలాంటి పరిస్థితి మరోసారి రాకుండా ఏదైనా మార్గం చూపాలని కాలనీ వాసులు వేడుకున్నారు

**అప్రమత్తమైన యంత్రాంగం...**

భారీ వర్షాల నేపథ్యం లో యంత్రాంగం అలర్ట్ అయ్యింది ఎప్పటికప్పుడు వర్ష సూచనలను ప్రజలకు చేరవేస్తూ వారికీ ఎటువంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి అపాయం జరగకుండా తాగు చర్యలు తీసుకుందిూ

# మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షల వేలువ



ఆలేరు ఆగస్టు 16 (నిజం చెపుతాం) మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ శాసనసభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు యాదగిరిగుట్టలో ఘనంగా జరిగాయి.శనివారం నాడు నియోజకవర్గానికి చెందిన నాయకులు,కార్యకర్తలు కలిసి ఆమె జన్మదినాన్ని ప్రత్యేకంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.కార్యకర్తలు మాట్లాడుతూ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి రాజకీయాల్లో సాధించిన ప్రత్యేక స్థానం,నియోజకవర్గ ప్రజల కోసం అందించిన సేవలను స్మరించుకున్నారు.ఆమె మార్గదర్శకత్వంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలపడుతుందన్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు.ఈ వేడుకల్లో బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు బీజని బాల్‌రాజ్,సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షుడు గంగదారి సుధీర్‌కుమార్,కొండ చంద్రారెడ్డి,మైల శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే రెండు రోజులు జిల్లా లో భారీ వర్షాలు

**- జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ డా.జి జానకి షర్మిల**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 16 (నిజం చెపుతాజిల్లాలో నిన్న రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈరోజు ఉదయం జిల్లా ఎస్పీ నిర్మల్ పట్టణ సమీపంలోని సిద్దాపూర్ వాగును సందర్శించి అక్కడున్న పరిస్థితిని సమీక్షించారు. రాబోయే రెండు రోజులు అతి భారీ వర్షాలు కురిసేఅవకాశం ఉన్నందున జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పట్లతో పోలీస్ అధికారులను, సిబ్బందిని సిద్ధం చెయ్యడం జరిగిందనీ, ప్రజలు కూడా గ్రామాలలో/ పట్టణాలలో పాత ఇళ్లు, గుడిసెల్లో, శిథిలావస్థలో ఉన్న నివాసలలో ఉండే వారు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.నిర్మల్ రూరల్ ప్రాంతంలోని కౌట్ల (కె) గ్రామంలో 10 పురాతన ఇండ్లు కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయని అక్కడున్న పోలీసు అధికారులు,ఎస్పీ దృష్టి కి తీసుకువచ్చారు, వెంటనే జిల్లా ఎస్పీ ,వారిని ఆ ఇండ్లల్లో నుండి ఖాళీ చేయించి,అక్కడి నుండి ప్రజలను గ్రామపంచాయతీకి తరలించే విధంగా చర్యలు తీసుకున్నారు.అలాగే స్వర్ణ, కడెం ప్రాజెక్ట్ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గొర్రెలు, పశువులు కాపరులు అటువైపు గానీ వాగులు, వంకలు వైపు వెళ్లవద్దని, గ్రామాలలో కూడా ఎప్పటికప్పుడు పరిస్థితులను తెలుసుకునేందుకు బ్లూ కోల్టు, పెట్రో కార్ల సిబ్బంది నిరంతరం గస్తీ చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించిచార

**ువర్షాల కారణంగా జిల్లా ప్రజలకు ఎస్పీ తగు సూచనలు**

జిల్లాలో నిన్నటి నుండి కురుస్తున్న భారీ వర్షాల వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ కొన్ని ముఖ్యమైన జాగ్రత్తలు పాటించగలరు.వర్షానికి తడిసిన విద్యుత్ స్థంబాలను, గోడలను తాకరాదు, వాటికి కరెంట్ షాక్ వచ్చి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.ఇనుప వైర్ లపై గృహిణి లు బట్టలు ఆరవేయరాదు కరెంట్ షాక్ తగిలే ప్రమాదం ఉంటుంది.ఇంటి పై కప్పుగా వేసిన ఇనుప రేకులను తాకరాదు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లు ,మట్టీ గోడలు తో ఉన్న ఇళ్ళలో, ఉధృతంగా ప్రవహించే నాలల దగ్గర ఉండే నివాసలలో ఉండకండి,అవి ఊహించని విధంగా కూలిపోయి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంటుంది.రైతులు మీ వ్యవసాయ బావుల వద్ద ,బోర్ ల వద్ద కరెంట్ పెట్టె ముందు తడిసిన స్టార్టర్ బాక్స్ లను,ఫ్యూజ్ బాక్స్ లను చేతులతో ముట్టుకోరాదు.వరద నీటికి చెరువులు,కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది. కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.చిన్నపిల్లలు మరియు ఈత రానివారు ఎట్టిపరిస్థితుల్లో కూడా చెరువు లోకి ఈత కు గాని లేదా చేపల వేటకు గాని వెళ్ళరాదు. తల్లిదండ్రులు పిల్లలను బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి. వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి , అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది. కావున జాగ్రత్తగా, నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి. అని సూచించారు.ఈ సందర్భనలో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తో పాటు నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ, పట్టణ ఎస్ ఐ సంజీవ్, గ్రామీణ పోలీసు స్టేషన్ ఎస్ఐ లింబాద్రి, ఇంకా ఇతర పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఇందిరా మహిళా శక్తి ఉత్తమ అవార్డు




ఇచ్చోడ ఆగస్టు 16,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలోని 79 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల సమాఖ్య ఆధ్వర్యంలో పనిచేస్తున్న కడదారపు భాస్కర్ సిసి కి ఉత్తమ అవార్డు అదిలాబాద్ జిల్లా డిఆర్డిఏ పిడి ఆర్ .రవీందర్, ఏపిఎం గోవిందరావు చేతుల మీదుగా ఈ అవార్డు తీసుకోవడం జరిగింది. గ్రామీణ నిరుపేద సంస్థ లో బ్యాంకు లింకేజ్, ఎస్ ఎస్ జి ట్రాన్జక్షన్, సంఘాల పనితీరు, అన్ని రంగాలలో ఇచ్చోడ మండల లోని 100% పనిచేయడం వలన శుక్రవారం కడదారపు భాస్కర్ మాట్లాడుతూ ఈ అవార్డు ఇచ్చోడ మండల ఐకెపి కే సొంతమని ఆయన తెలిపారు .ఇలాంటి అవార్డులను ఇంతకుముందు తెలంగాణ రాష్ట్ర లో మొట్టమొదటిసారిగా అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రానికి కదక్కిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షురాలు అరుంధన,డి ఆర్ డి ఎ పిడి రవీందర్, ఏటీఎం గోవిందరావు ఐకెపి సీసీలు, ఏ పి ఎం స్ మరియు ఇతర డిపార్ట్మెంట్స్ , ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ ను సందర్శించిన అదనపు కలెక్టర్ శ్యామల దేవి




ఇచ్చోడ ఆగస్టు 16,(నిజం చెపుతాం) ఇచ్చోడ మండల కేంద్రాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ శ్యామల దేవి మాట్లాడుతూ ఇంక మూడు రోజుల భారీ వర్షం ఉంది కాబట్టి ప్రజలు, గర్భిణీలు అందరు కూడా అప్రమత్తంగా ఉండాలని తెరపడం జరిగింది. జిల్లా వైద్యాధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఇచ్చోడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించారు. నిన్న రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వరద నీరు చేరడం వలన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పర్యవేక్షించి తగు జాగ్రత్తలు తెలియజేశారు.మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ ముందస్తు జాగ్రత్తగా 3 డెలివరీ అయిన గర్భవతులను గుడిగత్నూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించడం జరిగింది. అలాగే మరొక గర్భవతి డెలివరీ కోసం అదిలాబాద్ రిమ్స్ కి పంపించడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో వైద్య సిబ్బంది ఎం.ఎల్.హెచ్.పి ప్రశాంత్, పి హెచ్ ఎన్ రాజు భాయి హెల్త్ అసిస్టెంట్ సుభాష్, రాజ్ కిరణ్ పాల్గొన్నారు.

# ఘనంగా సన్మానం



ఇచ్చోడ ఆగస్టు 16,(నిజం చెపుతాం) అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన ఎస్సీ ,ఎస్టీ, అదిలాబాద్ విజిలెన్స్ మనిటరింగ్ గా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నియమించడం జరిగింది.ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎడమ బొజ్జు పటేల్ మరియు ఆదివాసి నాయక్ పోడు అదిలాబాద్ జిల్లా బొంత ఆశ రెడ్డి నాయక్ పోడు కుల సంఘం సభ్యురాలు పుల్లేడు శ్యామలను శనివారం ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ఎస్సీ నాయకులు, బొంత ఆశ రెడ్డి,మాజీ సర్పంచ్ ఉట్నూర్ జిల్లా అధ్యక్షుడు గుడిపల్లి భీమన్న, నాయకులు ఆరే భీమన్న, సి పెళ్లి మల్లేష్, మాతి అక్కన్న,గద్దె గంగవ్వ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాల్వ లక్ష్మి నరసింహ స్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 16 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లాలోని ప్రసిద్ధ గాంచిన పుణ్యక్షేత్రమైన శ్రీ కాల్వ లక్ష్మీనరసింహస్వామి ఆలయం శనివారం భక్తులతో పోటెత్తింది. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు.శ్రావణ శనివారం అందులో శ్రీకృష్ణ జన్మాష్టమి కావడంతో ఆలయ ప్రాంగణం స్వామివారి నామస్మరణతో మార్మోగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మన్ అంగూర్ మహేందర్ ధర్మకర్తల మండలి తగు ఏర్పాట్లు చేసింది. నిర్మల్ పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి ఆదుముల్ల గంగాధర్ మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి భక్తులకు మహా ప్రసాదాన్ని అందజేశారు. ఆలయంలో భక్తుల రద్దీని ఉద్దేశించి దిలావర్ పూర్ ఎస్సై రవీందర్ బందోబస్తు కల్పించారు.

# జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం ప్రభావంగా ఇబ్బందుల్లో ఉన్న ప్రజలను అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఆదుకోవాలి..

**- ఆరెల్లి మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు**



ఇచ్చోడ ఆగస్టు 16,(నిజం చెపుతాం )అదిలాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం మీడియా సమావేశంలోఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ మాట్లాడుతూ..నిన్న రాత్రి నుండి జిల్లా వ్యాప్తంగా అన్నిచోట్ల కురిసిన భారీ వర్షం కారణంగా ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమై బిక్కుబిక్కుమంటూ నిరాశ్రయులైన ప్రజలకు ధైర్యాన్నిస్తూ ఆత్మస్థైర్యంతో పాటు, ప్రభుత్వపరంగా తక్షణ సాయం అందించాలని అలాగే ఈ క్లిష్ట పరిస్థితులలో వరద ఉధృతికి నష్టపోయి ఇబ్బందులు పాలైన దళిత, గిరిజన వాడల్లో జిల్లా కలెక్టర్ స్వయంగా పర్యటన చేసి సహాయాన్ని అందించాలని కోరుతూ.. వరద బాధితులకు జిల్లా స్థాయి అధికార యంత్రాంగం, స్థానిక ప్రజా ప్రతినిధులు తమ వంతు సహాయం అందించాలని ఎమ్మార్పీఎస్ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము.

# ఆడపిల్లలతో అసభ్య ప్రవర్తన... మాదాపూర్ లేడీస్ హాస్టల్ లో నిర్వాహకుడికి జయ శుద్ధి.

శేరిలింగంపల్లి, ఆగస్టు 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - హైదరాబాద్లోని మాదాపూర్ లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఆడపిల్లలతో అసభ్యంగా ప్రవర్తించిన హాస్టల్ నిర్వాహకుడికి అమ్మాయిలు, కుటుంబ సభ్యులు దేహశుద్ధి చేశారు. ఎన్ పి పి ఎగ్జిక్యూటివ్ ఉమెన్స్ హాస్టల్ నిర్వహిస్తున్న సత్య ప్రకాష్ అనే వ్యక్తి తమతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని అమ్మాయిలు తమ తల్లిదండ్రులకు ఫిర్యాదు చేశారు. దీంతో వారు శనివారం హాస్టల్ కు వచ్చి సత్య ప్రకాష్ ను చితకబాదారు.ం

# అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా సభ్యుల అరెస్టుం






శేరిలింగంపల్లి, ఆగస్టు 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్‌లోకి 12.08.2025న, ముసుగులు ధరించిన ఆరుగురు గుర్తు తెలియని సాయుధ నేరస్థులు చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్‌లోకి ప్రవేశించారు. వారు డిప్యూటీ మేనేజర్ సతీష్ కుమార్‌పై కాల్పులు జరిపారు, అతని ఎడమ మోకాలికి గాయమైంది మరియు బంగారు పూతతో కూడిన వెండితో సహా దాదాపు 10 కిలోల వెండి వస్తువులను దోచుకున్నారు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు. చందానగర్ %ూా ఖ/ం 11(2), 115(2), 127(2), 324(3), 310(2), 351(3) దీచీూ తీ/ష% సెక్షన్ 25(1-%దీ%), 27(1) ఆయుధ చట్టంలో %జతీ.చీశీ%.890/2025లో కేసు నమోదు చేయబడింది. హైదరాబాద్‌లోని చందా నగర్‌లోని ఖజానా జ్యువెలర్స్‌లో దోపిడీ నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు మరియు సుమారు 900 గ్రాముల బరువున్న వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. తదుపరి దర్యాప్తులో (7) మందిని గుర్తించారు. అరెస్టు చేసిన నిందితుల వివరాలు: 1. ఆశిష్ కుమార్ సింగ్, వయస్సు: 22 సంవత్సరాలు, సరణ్ జిల్లా, బీహార్ రాష్ట్రం.

2. దీపక్ కుమార్ సా, వయస్సు: 22 సంవత్సరాలు, సరణ్ జిల్లా, బీహార్ రాష్ట్రం.

3. ఇతర నేరస్థులు. బీహార్‌కు చెందిన నిందితులు హైదరాబాద్‌లోని బంగారం మరియు వజ్రాల ఆభరణాల దుకాణాలను తుపాకీలను ఉపయోగించి దోచుకోవాలని ప్లాన్ చేశారు. హైదరాబాద్‌లో వెల్డింగ్ కార్మికుడైన వారి సహచరుడు దీపక్ కుమార్ సా సహాయంతో, వారు 31.07.2025న జీడిమెట్లలోని ఆస్బెస్టాస్ కాలనీలో వసతిని అద్దెకు తీసుకుని, రెండు సెకండ్ హ్యాండ్ బైక్‌లను కొనుగోలు చేసి, చందానగర్‌లోని షోరూమ్‌లను పరిశీలించారు. చివరకు వారు ఖజానా జ్యువెలర్స్‌లో దోపిడీకి పాల్పడ్డారు. తరువాత, నిందితుడు ఆశిష్ కుమార్ సింగ్‌ను మహారాష్ట్రలో అరెస్టు చేశారు మరియు అతని సమాచారం ఆధారంగా, బస, వాహనాలను ఏర్పాటు చేసిన మరియు లక్ష్యాలను గుర్తించడంలో సహాయపడిన దీపక్ కుమార్ సాహ్‌ను కూడా అరెస్టు చేశారు. ఆభరణాల దుకాణాల నిర్వహణ సంస్థలు పని వేళల్లో తగిన భద్రతా వ్యవస్థను కలిగి ఉండాలని మరియు అటువంటి సంఘటనలను నిరోధించడానికి వారి దుకాణాల వద్ద మరియు సమీప పోలీస్ స్టేషన్లలో చొరబాటు హెచ్చరిక ప్యానెల్‌ను కలిగి ఉండాలని సూచించబడింది. పైన పేర్కొన్న అరెస్టులు సైబరాబాద్ పోలీసు కమిషనర్ పర్యవేక్షణలో సైబరాబాద్‌లోని ఎస్ ఓ టి , సీసీస్, ఎల్ అండ్ ఓ సిబ్బంది సంయుక్త ప్రయత్నాలతో జరిగాయి. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్,మాధపూర్ జోన్,సైబరాబాద్.

# మంత్రి నుండి ప్రశంసా పత్రం అందుకున్నచడపంగు కీర్తన




హుజూర్నగర్ మండలం ఆగస్టు 16 నిజం చెపూతాం న్యూస్ (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామ నివాసి చడపంగు కీర్తన నిన్న జరిగిన స్వతంత్ర ఉత్సవాలలో నీటి పారుదలశాఖ పౌర సరఫరాల మంత్రి వర్యులు ఉత్తమకుమార్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంస పత్రం అందుకున్న సందర్భంగా గ్రామ ప్రజలు అభినందనలు తెలియజేశారు ట్రాక్టర్ డ్రైవర్ గా జీవితం గడుపుతూ ఉన్న చడపంగు పెద్ద వెంకటేశ్వర్లు సైదమ్మ కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న వారికి ముగ్గురు సంతానం వారిలో ఒక కుమారుడు ఇద్దరు కుమార్తెలు చడపంగు అనిల్ బాబు పెద్ద కుమార్తె జీవిత చిన్న కుమార్తె కీర్తన ముగ్గురు సంతానం కలదు రెక్కాడితే కానీ కడుపు నిండిన రోజులలో ముగ్గురుని ఉన్నత చదువులు చదివించి చిన్న కుమార్తె చడపంగు కీర్తన బీటెక్ పూర్తి చేసి 2018 లో కమ్యూనికేషన్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది మొదటి పోస్టింగ్ ఖమ్మం జాయిన్ అయ్యి 2022 ఆగస్టు 15 అప్పటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా విశిష్ట సేవ పత్రం అందుకున్న 2024 లో సూర్యపేట ఎస్పి ఆఫీసులో హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్ పొంది సూర్యాపేటకు బదిలీ అయింది అప్పటినుండి తమ ఉద్యోగ పరిధిలో విశిష్ట సేవలు చేసుకుంటూ నిన్న జరిగిన స్వతంత్ర వేడుకల్లో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ సేవ ప్రశంస పత్రం అందుకోటు చాలా గర్వంగా ఉన్నది తల్లిదండ్రులు కొనియాడారు ప్రతి ఒక్కరు తమ చేసే ఉద్యోగంలో అంకితభావంతో పనిచేసే ప్రజా సేవలో నిమగ్నం కావాలని వారు అన్నారు

# గుండెపురిలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



నాగారం ఆగస్టు16 నిజం చెపుతాం నాగారం సర్కిల్ పరిధిలోని తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామంలో శ్రీకృష్ణుడి పుట్టినరోజు సందర్భంగా జన్మాష్టమి పండుగను శనివారం జరుపుకుంటాం. సృష్టి స్థితి కారకుడైన శ్రీకృష్ణుడి జన్మదినాన్ని కృష్ణాష్టమి లేదా శ్రీకృష్ణ జన్మాష్టమి లేదా గోకుల అష్టమి అని కూడా అంటారు. శ్రీకృష్ణుడు శ్రావణ బహుళ అష్టమి రోజున రోహిణి నక్షత్రంలో జన్మించినాడు ఈ ఏడాది శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గుండెపురి గ్రామంలో శ్రీకృష్ణుని వేషధారణలో పాలకుర్తి యశ్వంత్ గౌడ్, గోపికల వేషాధనలో, పాలకుర్తి రిత్విక, గౌరీ,సింధు, అందరిని అలరించారు

# ఘనంగా శ్రీకృష్ణ జన్మదిన పండగ





**- శ్రీకృష్ణ, గోపిక వేషాదరణ అలంకరణతో చిన్నారులు**

నేరేడుచర్ల, ఆగష్టు 16(నిజం చెపుతాం న్యూస్):ఈ సంవత్సరం (2025లో), కృష్ణాష్టమి ఆగస్టు 16న శనివారం రోజున శ్రీకృష్ణ జన్మదినం ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ కృష్ణుని జన్మదినం. శ్రావణమాసంలో ప్రత్యేక పండుగ నిర్వహిస్తారు భక్తులు ఉపవాసం ఉంటారు, శ్రీ కృష్ణుని విగ్రహాన్ని లేదా ఫోటోను పూజ చేసి భజనలు, కీర్తనలు చేస్తారు. శ్రీకృష్ణుడికి ఇష్టమైన ఆహారం వెన్న, పెరుగు, ఇతర పాల ఉత్పత్తులను నైవేద్యంగా సమర్పిస్తారు. వేడుకలుదేవాలయాలు, ఇళ్లలో ప్రత్యేక అలంకరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నాట్య ప్రదర్శనలు జరుగుతాయి. కృష్ణాష్టమి భక్తి, ప్రేమ, త్యాగం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. నేరేడుచర్ల లోని ఆలయాలలో కూడా కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. 2025లో కృష్ణాష్టమి ఆగస్టు 16న కృష్ణుని న్మదినాన్నిశ్రావణమాసంలోభక్తులుజరుపుకుంటారు కృష్ణ జన్మాష్టమి సంస్కృతం, హిందూ ఇతిహాసాలలో శ్రీ మహావిష్ణువు ఎనిమిదవ అవతారం శ్రీకృష్ణుడి జన్మదినం. కృష్ణ జన్మాష్టమిని కృష్ణాష్టమి అని లేదా జన్మాష్టమి లేదా గోకులాష్టమి లేదా అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారు. . కృష్ణాష్టమి. యశోదమ్మతో బాలకృష్ణుడు. యితర పేర్లు, జన్మాష్టమి,గోకు2025 ఈఏడాది కృష్ణాష్టమి లేదా శ్రీకృష్ణ 5 గంటల క్రితం ం సంతానం లేని దంపతులకు శ్రీకృష్ణ జన్మాష్టమి పండుగ చాలా విశేషమైనది. సంతానం లేనివారు ఈ జన్మాష్టమి రోజు ఉపవాసం ఉండి బాల గోపాలుడిని పూజించాలని చెబుతుంటారు. అలా చేయడం వల్ల కృష్ణుడి దయతో సంతానం కలుగుతుందని భక్తుల నమ్మకం. ఈరోజున భక్తజనం భజనలు, కీర్తనలు చేస్తూకృష్ణ జన్మాష్టమి 2025 – భారతదేశంలో జరిగే పండుగ .అనువదించబడింది ం కృష్ణ జన్మాష్టమి , గోకులాష్టమి అని కూడా పిలుస్తారు, ఇది ఏటా జరిగే హిందూ పండుగ . శ్రీకృష్ణుని జన్మదిన వేడుక. పంచాంగ లేదా హిందూ క్యాలెండర్ ప్రకారం, ఇది శ్రావణ మాసంలో ప్రత్యేకంగా పూజలు చేసి చిన్నారులతో వేషాదరణలతో ఆటపాటలతో శ్రీకృష్ణ జన్మ దిన పండుగను ఘనంగా నిర్వహించారు.

# లో లెవెల్ బ్రిడ్జితో తప్పని తిప్పలు

**- వర్షం తగ్గిన వాగు తగ్గలే**
**- కోట్ల పనులు చేశారు ఊరు తో సంబంధం ఉన్న బ్రిడ్జి మరిచారు**

గరిడేపల్లి ఆగష్టు 16(నిజం చెపుతాం)గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో గత మూడు రోజుల నుండి వర్షం కారణంగా ఊర చెరువు వాగు ఉధృతంగా ప్రవహించడంతో లో లెవెల్ గా ఉండడం వల్ల అందులో వచ్చిన చెట్లు చిక్కుకొనిపోయి జమ్ము చెత్త అగడంతో వర్షం ఆగిన వాగు తగ్గకపోవడంతో ప్రజలు ఊళ్లోకి వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది గత రెండు రోజులుగా తమ పనులు చేస్తున్న ఎప్పటికప్పుడు వచ్చిన చెత్త బ్రిడ్జ్ లో ఇరుక్కుపోవడంతో మరల బ్రిడ్జి పైకి నీరు వస్తూనే ఉంది. అధికారంలో ఉండి గత ఐదు సంవత్సరాలుగా కోట్ల రూపాయల పనులు చేశామని మా బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ఎన్నోసార్లు తెలిపారు. అన్ని పనులు చేసిన ఊర్లోకి వెళ్లడానికి లో లెవెల్ బ్రిడ్జి ప్రధాన మార్గమైన పట్టించుకోలేదని ప్రధాన సమస్యలపై దృష్టి పెట్టలేదని పలువురు గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు.



# పేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ పండుతో ఆర్థిక భరోసా

**- మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన లబ్ధిదారులు**

గరిడేపల్లి ఆగష్టు 16 (నిజం చెపుతాం) శనివారం రోజు గరిడేపల్లి మండలం కల్మలచెరువు గ్రామంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో పేద కుటుంబాలకు అనారోగ్య కారణాలతో చితికి పోతున్న వేద కుటుంబాలకు ఆర్థిక భరోసాను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆరు లక్షల రూపాయల చెక్కులను జానపాటి వినోదు, కట్టబోయిన మంగమ్మ, ఒట్టే వెంకన్న ఆనంద్, ధనమ్మ, సల్ల చంద్రమ్మ, అమరపు చిన్న మట్టయ్య, మహేశ్వర, దుర్గయ్య వారి కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పించి వారిని ఆదుకున్నారని ఈ సందర్భంగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆ చెక్కులను గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల యోహాను, మాజీ జడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య, మాజీ సర్పంచ్ మూలగుండ్ల విజయ సీతారాం రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరే కృష్ణారెడ్డి, గుండ్ల సత్యనారాయణ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలకురి కృష్ణ ప్రసాద్, నెట్టే నరసింహారావు, బొలగని సైదులు, నవీను, బాల్న నరసింహారావు, కృష్ణారెడ్డి, మూలగుండ్ల సుధాకర్ రెడ్డి, గుండ్ల సత్యనారాయణ రెడ్డి, ఆదిమల్ల గోపి తదితరులు పాల్గొన్నారు.




# గ్రామానికి ఐమాక్స్ లైట్స్ మంజూరు

నాగారం ఆగష్టు 16. నిజం చెపుతాంనాగారం మండలం ఫణిగిరి గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ సహకారంతో గ్రామానికి మూడు ఐమాక్స్ లైట్లను దాదాపు 5 లక్షల వ్యయంతో మంజూరు చేయగా ఎస్సీ కాలనీలో, సంత జరిగే ప్రదేశంలో, మ్యూజియం పక్కన ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యువజన సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి, జిల్లా నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాతి పద్మ వీరమల్లు గౌడ్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ,తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంపాల రవి, గుడి చైర్మన్ లక్ష్మీకాంత్, పిఏసిఎస్ డైరెక్టర్లు అవిలయ్య, రావుల సత్తయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల కరుణాకర్, శేఖర్ రెడ్డి, నాతి వెంకన్న, మందుల వెంకన్న, యాట భాస్కర్, చుక్క మల్లేష్, ఆకారపు సోమయ్య, వెంకటయ్య, కొమురె



# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...

చర్ల ఆగస్టు16( నిజం చెపుతాం) యాదవులకు ఎంతో ఇష్ట దైవంగా పూజించే శ్రీకృష్ణుడి జన్మదిన వేడుకలు యాదవ సంఘాల ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మండలంలోని . చర్ల లోని గొల్లగట్ట లో ఉట్టిగొట్టే కార్యక్రమంలో రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు. పోలిన లంక రాజు. సోయం రాజారావు సుందర్ సురే ష్ పాల్గొన్నారు పెద్దలు మహిళలు పిల్లలు పాల్గొని ఉట్టిగట్టేందుకు ఒకరి కంటే ఒకరు పోటీపడ్డారు. మండలంలో రాళ్ల గూడెం గుంపెనగుడెం తేగడ ఆంజనేయ పురం కుదునూరు గ్రామాల్లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నృత్యాలు డప్పు వాయిద్యాల నడుమ స్వామి వారిని పురవీధుల్లో ఊరేగించారు భక్తులు స్వామివారికి కానుకలు సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# ఆకర్షించిన చిన్ని కృష్ణుడు వేషధారణ

గరిడేపల్లి ఆగస్టు 16 (నిజం చెపుతాం) మండల కేంద్రమైన గరిడేపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఎంతో ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా గరిడేపల్లి కి చెందిన చెన్న అరుణ, నరేష్ దంపతుల కుమారుడు చెన్నా భువి చిన్ని కృష్ణుడు వేషంలో అందర్నీ మంత్రముగ్ధులను చేశాడు. చిన్ని కృష్ణుడిని పొదిగిన వేషధారణ, కృష్ణుడి చలాకీ తనం, ఆటపాటలతో, చిలిపి చేష్టలు అందరిని ఆకట్టుకున్నాడు.



# సీతారాం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమించాలి...





**- స్వాతంత్ర్య ఫలాలు.. ప్రజలందరికీ అందాలి..**
**- మచ్చ వెంకటేశ్వర్లు...సిపిఎం జిల్లా కార్యదర్శి .**

చర్ల ఆగస్ట్ 16(నిజంచెపుతాం) భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవడం కోసం, స్వాతంత్ర్య ఫలాలు ప్రజలందరికీ అందాలని పోరాడిన గొప్ప నాయకుడు సీతారాం ఏచూరి అని సీపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు తెలిపారు, శనివారం నాడు బి ఎస్ రామయ్య భవన్ లో సిపిఎం జాతీయ నాయకులు, మాజీ ఎంపీ సీతారాం ఏచూరి 73వ జయంతి సభ మచ్చ రామారావు అద్యక్షతన జరిగింది, ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మండల ఇన్చార్జి రేపాకుల శ్రీనివాస్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్ల దొరల పాలన పోవాలని,మన దేశాన్ని మనమే పరిపాలించాలని,దేశ సంపద ప్రజలందరికీ అందాలని జరిగిన స్వాతంత్ర్యోద్యమంలో అనేక మంది అమరులయ్యారని అన్నారు, కానీ నేడు నల్ల దొరల పాలన లో దేశ సంపద దోచుకుంటున్నారని, ఈ దోపిడీ పాలన వల్ల పేదలు మరింత నిరుపేదలుగా మారుతున్నారని అన్నారు, సీతారాం ఏచూరి సంపన్న కుటుంబంలో జన్మించినా, జీవితాంతం పేద ప్రజల కోసం, దోపిడీ లేని సమాజం కోసం కృషి చేశారన్నారు, ప్రపంచంలోనే అత్యంత మేధావిగా, రాజకీయ కోవిదుడుగా ప్రజలందరి మన్ననలు పొందిన నాయకుడన్నారు, కార్పోరేట్, మతతత్వ ప్రభుత్వం నేడు దేశంలో పాలన సాగిస్తోందని ,ఈ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో నిరుద్యోగం, పేదరికం విపరీతంగా పెరిగిపోయిందని విమర్శించారు, బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని , రాష్ట్రాల హక్కులను హరిస్తోందని అన్నారు, ఈ విధానాలకు వ్యతిరేకంగా సీతారాం ఏచూరి దేశంలో ఉన్న బిజెపియేతర పక్షాలను, మేధావులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని తెలిపారు,ఈ ఐక్య పోరాటాలు మరింత ఉధృతం చేయడమమే నేడు ప్రజలముందున్న కర్తవ్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు,మండల కమిటీ సభ్యులు పి.సమ్మక్క,బందెల చంటి,పామర్ బాలాజీ, నవీన్,వరదల వరలక్ష్మి,షారోని, శ్యామల కాంతయ్య,మల్లారపు నర్సింహారావు,ఇరప నాగమ్మ,మడప ఇందు,సోడి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారుం

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను రెడ్ అలర్ట్‌గా ప్రకటించిన కలెక్టర్

**- రెడ్ అలర్ట్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**
**- శనివారం సాయంత్రం మరియు రాత్రి భారీ వర్షం పడే అవకాశం.జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

భద్రాచలం ఆగస్టు 16 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:వాతావరణ శాఖ తెలిపినట్లుగా, శనివారం (16.08.2025) సాయంత్రం మరియు రాత్రి సమయం లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రస్తుతానికి పెద్ద వర్షపాతం లేనప్పటికీ, రాత్రికి వర్షాల తీవ్రత పెరిగే అవకాశముందని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, తెలిపారు.దీని నేపథ్యంలో జిల్లా రెడ్ అలర్ట్ లో ఉందని కలెక్టర్ పేర్కొని, అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండి వెంటనే గ్రామాలు, రైతులు, స్థానిక సిబ్బంది మరియు ప్రజలకు సమాచారాన్ని చేరవేయాలని ఆదేశించారు.రైతులు ముఖ్యంగా సాయంత్రం తర్వాత వాగులు, పొలాలకు వెళ్లకూడదని హెచ్చరిస్తూ, ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ సురక్షితంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సూచించారు.ప్రమాదాల సందర్భంలో లేదా సహాయం కావాలనిపించినప్పుడు, ఇప్పటికే ఏర్పాటు చేసిన కంట్రోల్ రూములను సంప్రదించవచ్చునని తెలిపారు.ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్లు:కలెక్టర్ ఆఫీస్, భద్రాద్రి కొత్తగూడెం ( పాల్వంచ),08744-24195093929 19743 (వాట్సప్)సబ్ కలెక్టర్ ఆఫీస్, భద్రాచలం08743-23244493479 10737 (వాట్సప్)ఐ టి డీ ఏ, భద్రాచలం79952 68352జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు పై నంబర్లకు సమాచారం ఇవ్వగలరని జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం, కోరారు.




Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కృష్ణ అంటే?...

**- సర్వ మానవాళికి మార్గదర్శి! ఒక చైతన్యం!**

ఆగస్టు 16 (నిజం చెపుతాం న్యూస్): వైరా ప్రతినిధికృష్ణ అంటే పరమాత్మ స్వరూపం!కృష్ణ అంటే ఒక దేహం కాదు కృష్ణ అంటే ఒక విగ్రహానికి పరిమితం కాదు కృష్ణ అంటే ఒక కాలానికి పరిమితం కాదు కృష్ణ అంటే ఒక ప్రదేశానికి పరిమితం కాదు కృష్ణ అంటే ఒక చైతన్యం! సర్వ వ్యాప్తి, కాలాతీతుడు,శక్తిమంతుడు, ఐశ్వర్యవంతుడు,వ్యాకరణం, ఒక ఇంజనీర్,ఒక వైద్యుడు, ఒక న్యాయ మూర్తి,ఒక రైతు, ఒక కాపరి,ఒక సైన్యం,ఒక చక్రవర్తి,ఒక మార్గదర్శి,ఇంకా ఎన్నో ఆయనేముఖ్యంగా పరమాత్మనే నేను!అని చెప్పిన వాడు నేను అంతటా ఉన్న వాడిని నీలోని నాలోని ఉన్నది నేనే! అని చెప్పినవాడు నేనే అంటే పరమాత్మే అని చెప్పినవాడు అర్జునా నేను అది తెలుసుకున్నాను నీవు తెలుసుకోలేదు నీవు నేను ఒక్కటే! అది నీవు కూడా తెలుసుకో అది జ్ఞానం ద్వారా దివ్య జ్ఞానం ద్వారా మాత్రమే నీకు ఆ దివ్య జ్ఞానాన్ని తెలుపుతున్నాను అని భగవద్గీతను అర్జునుడికి బోధిస్తున్నట్లు సర్వ మానవాళికి అందించిన ప్రేమ స్వరూపుడుకృష్ణ(పరమాత్మ స్వరూపం రూపం) అందరిలోనూ, అన్నిటిలోనూ,అంతటా వ్యాపించి ఉన్నవాడుకృష్ణ అంటే కృషి చేయువాడు అంటే వ్యవసాయం చేయువాడు మన హృదయాలలో ఉన్న చీకటి అనే అజ్ఞాన మాలిన్యం తొలిగించి వెలుగు అనే జ్ఞానాన్ని ప్రకాశింప చేసేవాడుకృష్ణ అంటే చీకటి నలుపు అందులోనుండి వచ్చిన వెలుగే ఈ ప్రకాశంఎవరైతే తమలో ఉన్న నేను అనే అజ్ఞానాన్ని పార ద్రోలుకుంటారో వారిలో జ్ఞానమై తిష్ట వేసుకుని కూర్చుంటాడుకృష్ణుడు పూజలకు,స్తోత్రాలకు, భజనలకు జపాలకు, కీర్తనలకు,ద్యానాలకు, తపస్సులుకి,దాన ధర్మాలకు, క్షేత్ర దర్శనాలకు లభ్యం కాడు తాను చెప్పినది అర్థం చేసుకున్నవాడు,తాను చూపిన మార్గంలో నడిచిన వాడు,ఎవరైతే కర్మ చేస్తూ కర్మ మార్గంలో ఉంటూ నిష్కామ మార్గాన్ని అవలంబించి,నేను చేస్తున్నాను అన్న భావనని విడిచి పెడతారో,ఎవరైతే తన మార్గంలో ఉంటూ ఎవరైతే తమ హృదయాల్లో కోపం, ద్వేషం,అసూయ,డాంభికం, దర్పం,ఈర్ష్య,పగ ప్రతీకారం, గర్వం,అహంకారం మొదలగు



మాలిన్యాలను లేకుండా ఉంటారో ఎవరైతే అన్నిటిలోనూ అందరిలోనూ సర్వ జీవులలో సర్వ జీవ జాతులలోనూ పసుపక్ష్యాలలోనూ సర్వ మానవాళిలోనూ తననే చూసుకుంటారో నేను శరీరం కాదు ఆత్మ స్వరుపం అని తెలుసుకుంటారో,ఎవరైతే నిరంతరం ఆనంద స్వరూపంగా ఉంటారో ఇంకా ఉన్నాయి వారికి కృష్ణుడు లభ్యం అవుతాడు ఆయన బాటలో నడుస్తూ భగవద్గీతా పఠనం చేద్దాం మనం ఉద్ధరింప పడదాంసర్వం శ్రీకృష్ణార్పణమస్తులోకా సమస్తా సుఖినోభవన్తురేపటి తరానికి బతుకు, భద్రత లతోపాటు భారతీయత కూడా మన పిల్లలకు నేర్పండి

# భారతరత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పేయి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన బిజెపి నాయకులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 17 (నిజం చెపుతాం) ఘట్కేసర్ మండల సినియర్ నాయకులు ఉదయ్ ఆద్వర్యంలో నిర్వహించిన వాజపేయి వర్ధంతి కార్యక్రమంలో భాగంగా కోర్రేముల నారపల్లి చౌరస్తా వద్ద వాజ్పేయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంటెస్టడ్ ఎమ్మెల్యే మాజి ఎంపీపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి విచ్చేసి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు, తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకూ కట్టుబడిన వ్యక్తి వాజ్ పేయి తనకు ఎదురైన అన్ని కష్టాలను ఓర్పుతో భరిస్తూ అద్భుతమైన దార్శనికత ప్రదర్శించారు. ఆర్థిక, మౌలిక సంస్కరణలతో దేశ రూపురేఖలు మార్చారు. వాజ్పేయి దూరదృష్టి కారణంగా దేశం వికసిత్ భారత్ దిశగా అడుగులు వేసేందుకు పటిష్టమైన పునాది ఏర్పడింది. పార్లమెంట్ లోపలా వెలుపలా తనదైన ప్రసంగాలతో అందరినీ మంత్రముగ్దులను చేసేవారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకుందాం అని కార్యకర్తలకు



తెలియజేసారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రమేష్ నాయుడు, కోర్రముల గ్రామ శాఖ అధ్యక్షులు జగదీష్ గౌడ్, నాగరాజు, పోచారం మున్సిపల్ బిజెపి నాయకులు బిక్షపతి గౌడ్, గుండె నరేష్, రావుల శ్రీకాంత్ జానకి రామ్ నవిన్ తదితరులు పాల్గొన్నారు

# సాయి కృష్ణ కలుక్లేవులో షాక్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**- పరభాశించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 17 (నిజంచెపుతాం)చర్లపల్లి డివిజన్ పరిధిలోని సాయి కృష్ణ ఎంక్లేవ్ కి చెందిన శంకర్ గౌడ్ ఇల్లు షాట్ సర్క్యూట్ కారణంగా దగ్ధం కావడంతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ షార్ట్ సర్క్యూట్ జరగడం బాధాకరం అని ప్రభుత్వం నుండి వచ్చే సహాయం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నేమూరి మహేష్ గౌడ్, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, రాఘవ రెడ్డి, శ్రీనివాస్, శ్రీశైలం, ప్రసాద్ రెడ్డి



వెంకట్ శంకర్ నాయక్ వేణు స్వామి ఎల్లయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# చరిత్ర సృష్టించిన సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు అభినందించిన ఏఎస్పి

**- భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి.**

భద్రాచలం ఆగస్టు 16(నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కేరళ రాష్ట్రంలో ఆగస్టు 2 నుండి 7 వరకు నిర్వహించిన జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావుని భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ అభినందించారు. ఈ సందర్భంగా ఏ ఎస్ పి మాట్లాడుతూ కష్టపడితే సాధించలేనిది ఏమీ ఉండదని నిరూపించినటువంటి వ్యక్తి డివి శంకర్రావు అని కొనియాడారు.డెబ్భై మూడు (73) సంవత్సరాల వయసులో కూడా, పది సంవత్సరాల క్రితం హార్ట్ కి బైపాస్ సర్జరీ అయ్యి కూడా దీక్షా పట్టుదలతో, పవర్ లిఫ్టింగ్ క్రీడలో ఆరు నెలల అనతి కాలములోనే పట్టు సాధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలను అధిగమించి, జాతీయ స్థాయిలో నాలుగు బంగారు పతకాలను గెలుచుకొని చరిత్ర సృష్టించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్ రావు అని తెలిపారు.పవర్ లిఫ్టింగ్ ఇండియా కాంపిటీషన్ చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించారని తెలిపారు. అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు జీవితాన్ని




నిర్వచించలేవని , ప్రయత్నానికి వయసు అడ్డంకి కాదని, దృఢ సంకల్పం ఉంటే అడ్డంకులను మైలురాళ్లుగా మారుస్తుందని తెలిపారు. ఈ విజయం వృద్ధాప్యానికి పరిమితం అయ్యి అనారోగ్య సమస్యలు చుట్టూ ముట్టిన వాళ్లకు నూతన అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు అన్న చందాన సందేశాత్మకంగా వుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివి శంకర్రావు , సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి.రామిరెడ్డి, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు.

# కాలబైరవ ఆలయంలో( శ్రీకృష్ణ) అష్టమి విశేష పూజలు





**- కార్యనిర్వహకులుగా పూజల ప్రభాకర్, శామీర్పేట రాకేష్ రెడ్డి, షామీర్పేట వినోద్ రెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 17 (నిజం చెపుతాం) ఉప్పల్ బాగయత్తులో స్వయంభుగా వెలసిన కాలభైరవ ఆలయంలో ఆలయ కమిటీ పూజల ప్రభాకర్, శామీర్పేట రాకేష్ రెడ్డి, శామీర్పేట వినోద్ రెడ్డిని నూతన కార్యనిర్వహక లువుగా నిర్ణయించడం జరిగింది, ఆలయ పూర్తి బాధ్యతలు అభివృద్ధిలో కూడా ముందుండాలని నిర్దేశం చేసింది శనివారం (కృష్ణ) అష్టమి సందర్భంగా ఆలయంలో విశేష పూజలు అష్టమి ప్రత్యేక హెూమాలు కోట ఉషారాణి బాలకృష్ణ పంతులు ఆధ్వర్యంలో వైభవంగా జరుపబడ్డాయి అష్టమి సందర్భంగా ఆలయ దర్శనానికి వచ్చిన భక్తులు కుష్మాండ దీపాలను వెలిగించి స్వామివారికి మొక్కుకొని ఆలయ పూజారి కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు ఆశీర్వాదాలు తీసుకొని తీర్థప్రసాదాలు అందుకున్నారు (కృష్ణ)అష్టమి సందర్భంగా ఆలయ కమిటీ పూజల ప్రభాకర్ షామీర్పేట్ రాకేష్ రెడ్డి షామీర్పేట వినోద్ రెడ్డి లను కోట ఉషారాణి బాలకృష్ణ పంతులు శాలువాలతో సన్మానించి దీవించారు పూజల ప్రభాకర్ షామీర్పేట రాకేష్ రెడ్డి షామీర్పేట వినోద్ రెడ్డి కంచమీది శివయ్య కమ్మ లక్ష్మణ్ పొట్లూరి ఉపేందర్ బొమ్మల సుధాకర్ రమాకాంత్ రెడ్డి ఈగ సంతోష్ రెడ్డిగారి సంజీవరెడ్డి ఏలూరు నరసింహారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కాలభైరవ ఆలయ భక్తులకు శుభాకాంక్షలు అందజేశారు,

# 1’120 కిలోల ఎండు గంజాయిని పట్టుకున్న ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు,

**- రామంతపూర్ ఉప్పల్ బాగాయత్ ఏరియాలలో రెండు గంజాయిని అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులు**


మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 17 (నిజం చెపుతాం) డిపిఈఓ మల్కాజిగిరి సూచనల మేరకు ఏ ఇ ఎస్ మల్కాజిగిరి పర్యవేక్షణ లో శనివారం ఉదయం 16.08.2025 సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉప్పల్ సిబ్బందితో కలిసి రామంతాపూర్ ఉప్పల్ పరిసర ప్రాంతలో అక్రమంగా ఎండు గంజాయి రవాణా అమ్మకాలు జరుపుతున్నారనే సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తి లను ఉప్పల్ భాగయత్ ఏరియా లో పట్టుకున్నారు ఏ 1: పి. శివ తండ్రి సుధాకర్ ఐ.డి.ఏ. బొల్లారం, జిన్నారం, సంగా రెడ్డి జిల్లా, ఏ 2: ముకేష్ కుమార్ మహతొ తండ్రి రాజగిరిహి మహతొ ఐ.డి.ఏ. బొల్లారం, జిన్నారం, సంగా రెడ్డి జిల్లాలి వద్ద నుంచి (1.120) కిలోల గంజాయి (2) సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని వారి పై కేసు నమోదు చెయ్యడం జరిగింది.




తదుపరి నిందితులని విచారణ చేయగా ఏ 1 %డ% ఏ 2 ఒరిస్సా రాష్ట్రంలోని నుండి కిలోకు రూ. 3000/- చొప్పున ఎండు గంజాయిని తెచ్చి అవసరమైన వారికి ఎక్కువ ధరలకు చిన్న ప్యాకెట్లుగా చేసి ఎక్కువ ధరకు విక్రయించి లాభం పొందుతున్నారు.ఈ కేసులో బి. ఓంకార్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉప్పల్ ఎక్సైజ్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనం...

గండిపేట్, ఆగస్టు 16 (నిజం చెపుతాం): శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని పలు ఆలయాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అబిడ్స్ లోని ఇస్కాన్ ఆలయంలో శ్రీకృష్ణుని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాసింగ్ మాట్లాడుతూ ఇస్కాన్ ఆలయంలో శ్రీకృష్ణునికి అభిషేకం తో పాటు పూజలు చేసే అదృష్టం కలగడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. శ్రీకృష్ణుని పుట్టినరోజు సందర్భంగా పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. లంగర్ హౌస్ సంఘం రామాలయంలో చిన్ని కృష్ణునికి, మఠాధిపతి రాహుల్ దాస్ బాబా ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో భక్తి గీతాలాపన కొనసాగింది. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు.



# పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు అరుదైన ఫొటోను అందచేసిన కాంగ్రెస్ నేతలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఆగస్టు 17( నిజం చెపుతాం)టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు ఉప్పల్, మేడ్చల్, అసెంబ్లీ నియోజకవర్గాల ఇన్ చార్జీలు మందుముల పరమేశ్వర్ రెడ్డి, వజ్రేష్ యాదవ్ టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి బూపతి రెడ్డి ఫొటోను అందచేశారు. మహేష్ కుమార్ గౌడ్ ఇటీవల ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేను, సీఎం రేవంత్ రెడ్డి తో కలిశారు. ఈ అరుదైన ఫొటోను సేకరించి ఫ్రేం కట్టించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు అందచేశారు.



# ఘనంగా మాజీ ఎమ్మెల్యే పొంగిడి సునీతా మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ఆలేరు ఆగస్టు 16 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో మాజీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆలేరు బి.ఆర్.ఎస్. మండల,పట్టణ కమిటీల ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం ఆలేరు ప్రభుత్వ హాస్పిటల్ లో పండ్లు పంపిణీ చేసి సేవా కార్యక్రమాన్ని కొనసాగించారు.ఈ కార్యక్రమంలో మండల,పట్టణ మాజీ ప్రజా ప్రతినిధులు,పట్టణ మండల నాయకులు,పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



# రాజన్న అభివృద్ధి బాటలో మేము సైతం



మునుగోడు ఆగస్టు 15 (నిజం న్యూస్): మునుగోడు మండలం చొల్లేడు గ్రామానికి చెందిన వంగూరు అశోక్ యాదవ్ మునుగోడు అభివృద్ధి లక్ష్యంగా భావిస్తున్నా కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆశయానికి తోడ్పడుతు తన వంతు సహాయంగా 1,00,000 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# వాలీబాల్ జిల్లా జట్టుకు పాముకుంట విద్యార్థినుల ఎంపిక



రాజపేట,ఆగస్టు16(నిజంచెపుతాం) మండలంలోని పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఇద్దరూ వాలీబాల్ జిల్లా జట్టుకు ఎంపికయ్యారు.యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ - 15 సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు 9వ తరగతి విద్యార్థినులు రంగ అభిక్షిత,నాయిని సుకన్య ఎంపికయ్యారు.ఎంపికైన ఈ విద్యార్థినులు ఈ నెల 18,19 తేదీలలో సరూర్ నగర్ లోని వాలీబాల్ అకాడమీలో జరగనున్న రాష్ట్ర స్థాయి ఎంపిక పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారు. ఎంపికైన విద్యార్థినులను మరియు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు ఏ. ప్రభ ని ఎంఈఓ చందా రమేష్ గుప్తా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.

# ఏదుల గ్రామ ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

**- పందెం సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు**

**- శ్రీశైలం మల్లికార్జున యాదవ సంఘం**



ఏదుల మండలం రిపోర్టర్( నిజం చెపుతాం ) ఆగస్టు 16ఏదుల గ్రామ ప్రజలకు మరియు మండల ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు శ్రీకృష్ణ నీ బోధనలతో మీకు మనోధైర్యం లభించాలని జీవితంలో ఎదురయ్యే సవాల్లో అధగమించే ధైర్యాన్ని పొందాలని అక్షాంసిస్తూ శ్రీకృష్ణుని ఆశీస్సులు మీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ శ్రీకృష్ణ జన్మాష్టమి ఏదుల మండలం తరపునుంచి శుభాకాంక్షలు

# గిరిజన మూర్ఛ రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్

**- గిరిజన లంబాడ జాతికి కించపరిచేలా అవమానించిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి**



ఏదుల మండలం రిపోర్టర్ (నిజం చెపుతాం ) ఆగస్టు 16 మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోక్నాథ్ రెడ్డి క్షమాపణ చెప్పాలి ఉమ్మడి గోపాల్పేట్ కొత్తగా ఏర్పడినటువంటి ఏదుల మండలంలో భారతీయ జనతా పార్టీ మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి డీకే అరుణమ్మ రావడం విషయం మీకు అందరికీ తెలిసిందే రేవల్లి మండల అధ్యక్షులు ఒక గిరిజన బిడ్డ బాలునాయక్ గారు లంబాడ సామాజిక వర్గానికి చెందిన బిడ్డ బాలు నాయక్ గారికి చిన్న ఇంటిమేషన్ లేకుండా ఈ కార్యక్రమం చేయడం చాలా బాధాకరం దీనికి వెంటనే ఈ కార్యక్రమం నడిపించినట్టి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి భారతీయ జనతా పార్టీ గిరిజన ఈ కార్యక్రమాన్ని తెల్వకుండా జరపడం జరిగినదిమోర్చా రాష్ట్ర నాయకులు తిరుపతి నాయక్ డిమాండ్ చేయడం జరిగింది. చెప్పకపోతే త్వరలోనే లోక్నాథ్ రెడ్డి ఇంటికి ముట్టడించి చేయడం జరుగుతుంది

# ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న బిక్కవోలు మండలం అధికారులు:-

**- సి ఐ సుమంత్,తాసిల్దార్ కృష్ణ , వైద్యాధికారిణి ఎం దుర్గాదేవి, ఏవో శామ్యూల్ జాన్,వీఆర్వో ఎం శ్రీనివాస్, ఏం ఎల్ హెచ్ పి మనీషా**



నిజం చెపుతాంన్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్టు 16తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం:79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా వివిధ విభాగాలలో ఉత్తమ సేవలందించిన వారికి అవార్డులు అందజేశారు. అనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమంత్,బిక్కవోలు మండలం తాసిల్దార్ కృష్ణ,బిక్కవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఎం దుర్గా దేవి, బిక్కవోలు అగ్రికల్చర్ ఆఫీసర్ శామ్యూల్ జాన్, బలభద్రపురం విఆర్ఓ ఎం శ్రీనివాస్, బలభద్రపురం ఎం ఎల్ హెచ్ పి మనీషా లు మండలంలో ప్రజలకి అందుబాటులోఉంటూ,ఉత్తమ సేవలందించినందుకుగాను మంత్రి కందుల దుర్గేష్ మరియు జిల్లా కలెక్టర్ ప్రశాంతి చేతులు మీదిగా ఉత్తమ సేవ పురస్కారాలు అందుకున్నారు.వీరికి సహా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మండలప్రజలు, సిబ్బంది అభినందనలు తెలియజేశారు

# సర్దార్ గౌతు లచ్చన్న గౌడ్ 116 వ జయంతి వేడుకలు

కాకినాడ, ఆగస్టు 16 (నిజం ప్రతినిధి):స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, అణగారిన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సర్దార్ గౌతు లచ్చన్న అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కాకినాడ తన క్యాంపు కార్యాలయంలో సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి, రైతుల సంక్షేమం, కార్మికుల హక్కుల కోసం గౌతు లచ్చన్న విరోచిత పోరాటం చేశారన్నారు. స్వాతంత్ర ఉద్యమ పోరాటంలో చురుకుగా పాల్గొని శ్రీకాకుళం, విజయనగరం ఇతర ప్రాంతాల ప్రజలను చైతన్యవంతులను చేయడంలో ప్రధాన పాత్ర పోషించారన్నారు. వెనుకబడిన వర్గాల ప్రజలను చదువుకునేలా ప్రోత్సహించేందుకు హాస్టళ్ళు, పాఠశాలలు ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. భావితరాలకు సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని ఆదర్శంగా నిలుస్తుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమములో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎం.లిల్లి, బీసీ కార్పొరేషన్ ఈడీ ఏ. శ్రీనివాసరావు, సహాయ బీసీ. సంక్షేమాధికారి పి.రామ క్రిష్ణ, డబ్ల్యూహెచ్వోలు బహదూర్, వై. కల్పన, కారపు సూర్య శివ ప్రసాద్ ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# చేరువువీధి యూత్ ఆధ్వర్యంలో కర్రి దుర్గారెడ్డి(డి.ఆర్.99)పుట్టినరోజు వేడుకలు



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధిఆగస్ట్:17తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో చేరువువీధియూత్ఆధ్వర్యంలోకర్రిదుర్గారెడ్డి(డి.ఆర్ 99)కి ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిగాయి.ముందుగా డి.ఆర్ కి విజయలక్ష్మి ఫిష్ ఫామ్ అధినేత మరియు పార్టనర్ సత్తి వీరెడ్డి పూలమాలతోసత్కరించారు.సబ్బేళ్ళరామారెడ్డి(రెడ్డిసంఘముప్రెసిడెంట్)సబ్బేళ్ళసుజాతావీరరాఘవరెడ్డి(ఎంపీటీసీ)శాలువాతోసత్కరించారు.సబ్బేళ్ళసత్యంద్రారెడ్డి(8888),ద్వారంపూడివీరరాఘవరెడ్డి(వీరబాబు)కర్రిదుర్గారెడ్డి(శ్రీనుగారిమేనల్లుడు)కర్రి అచ్చిరెడ్డి(4వార్డు మెంబెర్),సత్తి శ్రీకర్ రెడ్డి,సబ్బేళ్ళ సత్యనారాయణ రెడ్డి(ఎస్.వి.వి) మేడపాటి సురేష్ రెడ్డి,కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలోకొనాలవెంకటరెడ్డి(పెద్దబుజ్జి) తాడి సత్యనారాయణ రెడ్డి,తాడి బాపిరెడ్డి,తేతలి శ్రీనివాసరెడ్డి,కర్రి గంగధర్ రెడ్డి,కర్రి సీతారామరెడ్డి,కర్రి గోవిందరెడ్డి,చిర్ల వీరరాఘవరెడ్డి, నల్లమిల్లి చిన్న వెంకటరెడ్డి, దుండు గంగరాజు,అయ్యప్ప,జెమ్మి,సతీష్, గోలుగురిఅమ్మిరెడ్డి,సత్తివెంకటరెడ్డి(కత్తురు వెంకటరెడ్డి),సబ్బేళ్ళ వీరరాఘవరెడ్డి(ఆటో జానీ),ఓగిరెడ్డి వెంకటరెడ్డి,ఖాదర్,నల్లమిల్లి శ్రీనివాసరెడ్డి(లిల్లి),సబ్బేళ్ళ అనిల్ కుమార్ రెడ్డి, తాడి మహేష్ రెడ్డి,నల్లమిల్లి కార్తిక్ రెడ్డి,దిలీప్ బ్రదర్స్,సుమంత్ శర్మ,అశోక్,వినయ్,నాని,రాంకి,రామారెడ్డి,పాల్గొన్నారు.. ప్రత్యేక ఆహ్వానితులు గా కొంకుదురు గ్రామానికి చెందిన కొవ్వూరివెంకటరామారెడ్డి(88),కొంకుదురు రాము విచ్చేసి డీ.ఆర్.కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 80వేలకు మరో 20 వేల రూపాయల డిపాజిట్ అందించిన నాగిరెడ్డి రామకృష్ణ




తూర్పుగోదావరి జిల్లా (కడియం)ఆగష్టు 16..,నిజం చెపుతాం న్యూస్.. కడియం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా మండలంలోని జేగురుపాడు జీవికే జిల్లా పరిషత్ హైస్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-25 సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో బాయ్స్ లో ఫస్ట్ వచ్చిన వారికి బాయ్స్ లో సెకండ్ సాధించిన నాగిరెడ్డి గంగరాజు నాగిరెడ్డి సత్యవతి దంపతుల జ్ఞాపకార్థం గతంలో 80,000 ఫిక్స్ డిపాజిట్ దానిమీద వచ్చే వడ్డీని ప్రతి సంవత్సరం ఫస్ట్ సెకండు వచ్చే వాళ్ళకి ప్రైజ్ మనీ గా ఇస్తున్నారు. ఆ 80,000 రూపాయలకు మరో 20,000 రూపాయలను, నాగిరెడ్డి గంగరాజు, సత్యవతి దంపతుల కుమారుడు జనసేన నాయకుడు ఎంపీటీసీ సభ్యుడు నాగిరెడ్డి సూర్య రామకృష్ణ, డిపాజిట్ చేయమని ప్రధానోపాధ్యాయుడు ఎం. సురేష్ కు, అందజేశారు. దీనితో కలిపి లక్ష రూపాయలు ప్రైజ్ మనీ డిపాజిట్ చేయడం జరిగింది దాని మీద వచ్చే వడ్డీని ప్రతి సంవత్సరం టెన్త్ ఫస్ట్ సెకండ్ వచ్చిన వారికి ప్రైజ్ గా ఇవ్వడం జరుగుతుందని సురేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాతూరి రాజేష్, కర్రి చిన్నబాబు విద్యా కమిటీ చైర్మన్ వనమాలి వెంకట బాలాజీ, దుడే శివ సుబ్రహ్మణ్యం, రంకిరెడ్డి చిట్టయ్య వనమాలి వెంకన్న బోనం నాగేశ్వరరావు, కొంబాబత్తుల సూరి కుమార్, వందే ధర్మరాజు, ,మద్దుకూరి సూరిబాబు కోలా వెంకటేష్, హనుమంతు శ్రీను, మాన్యం చంద్రమోహన్, వల్లూరి మోహనరావు, తదితరులు పాల్గొన్నారు

# మోడరన్ విద్యాసంస్థలలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. ఆగష్టు 16..నిజం చెపుతాం న్యూస్..రామచంద్రపురం పట్టణంలో శ్రీమతి గోలిమంగాదేవి మోడరన్ హైస్కూల్ నందు అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి ఆధ్వర్యంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ వస్త్ర ధారణలో తళుక్కున మెరిసారు. బాలకృష్ణుడు, గోపికల వేషధారణలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హైలైట్ గా నిలిచాయి.ఈ సందర్బంగా మోడరన్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. విరావు మాట్లాడుతూ.... శ్రీకృష్ణతత్వం మానవునికి ఆదర్శప్రాయమని, శ్రీకృష్ణుని బోధనలు పాటిస్తే మానవుని జీవితం పరిపూర్ణమవుతుందని పేర్కొన్నారు. మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... భారతీయ సంస్కృతిని ప్రతిబింబపజేసే పండుగలను నిర్వహించడంలో మోడరన్ విద్యాసంస్థలు నిత్యం ప్రథమ వరుసలో ఉంటాయన్నారు.అకడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి మాట్లాడుతూ.... మన సనాతన సాంప్రదాయాల పట్ల విద్యార్థులకు మక్కువ కలుగజేయవల సిన బాధ్యత ప్రస్తుత తరం విద్యావేత్తలపై ఉందని అభిప్రాయపడ్డారు. శ్రీకృష్ణతత్వంపై అకాడమిక్ డైరెక్టర్ ఆర్. ఉమాదేవి రూపొందించినఅష్టప్రశ్నావళినిఇంటర్మీడియట్ అకాడమిక్ అడ్వైజర్ సి.హెచ్.శ్రీనివాస్ ప్రశ్నల రూపంలో అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేసారు.ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ట్రెజరర్ శ్రీమతి గోలి మంగాదేవి, అకాడమిక్ డైరెక్టర్ కె. సాయిరాం చౌదరి, ఇంటర్ ప్రిన్సిపాల్ సిహెచ్ రాజేష్, వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, హైస్కూల్ కో -ఆర్డినేటర్ వై రాజు,మోడరన్ స్టాప్ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కాకినాడ గోకులం నందు అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలుకి భక్తులు స్వామివారి దర్శనానికి పోటెత్తారు...





కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 16:-కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక కర్ణం జంక్షన్ గోకులం రోడ్ నందు ఘనంగా గోకులం నందు నిర్వహించిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సంబరాలు అంబరాన్ని తాకినాయి. భక్తులు ఉదయం నుండి స్వామివారి దర్శనానికి క్యూ లైన్ ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. భక్తిశ్రద్ధలతో స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించినారు. గోకులం వ్యవస్థాపకుడు మురళి మాట్లాడుతూ 17 సంవత్సరాల నుండి దిగ్విజయంగా స్వామివారి కృపతో కృష్ణాష్టమి వేడుకలు ఎటువంటి అవరోధాలు లేకుండా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా భక్తులకు నేరుగా స్వామివారిని దర్శించుకునేందుకు క్యూలైన్లు ఏర్పాటు చేశామని అదేవిధంగా భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో ఉదయం నుండి స్వామివారిని దర్శించుకుంటున్నారని .శ్రీకృష్ణ జన్మాష్టమి కార్యక్రమమునుకు భక్తులు మరియు దాతలు సహాయార్థం స్వామివారి సేవకు మరియు స్వామివారి దర్శనానికి కృపకు పాత్రులు అయినారని పత్రికా పూర్వకంగా పేర్కొన్నారు.

# మరోసారి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీ సానా సతీష్ బాబు





కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) ఆగస్టు 16 :-క్రికెటర్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు కి మరోసారి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ( ఏ సి ఏ ) కార్యదర్శి బాధ్యతలు నేడు విజయవాడ క్లబ్ లో నిమ్మగడ్డ రమేష్ ( ఐఏఎస్ ) ప్రకటించిన ఎన్నికల లో ఏకగ్రీవంగా అప్పగించబడ్డాయి. వరుసగా రెండోసారి ఈ పదవిలో కొనసాగుతూ రాబోయే మూడేళ్లపాటు ఏ సి ఏ కి నాయకత్వం వహించనున్నారు.మొదటి టర్మ్‌లోనే ఆయన చేసిన కృషి విశేషమైంది. మహిళా క్రికెట్‌కి ప్రోత్సాహం, గ్రామీణ ప్రతిభావంతులను గుర్తించి ఏ పీ ఎల్ వరకు తీసుకురావడం, విశాఖ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీర్చిదిద్దడం, అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆ వేదికకు తీసుకురావడం వంటి విజయాలు ఆయన నాయకత్వానికి నిదర్శనాలు. ఈ కృషికి బీసీసీఐ నుంచి ప్రశంసలు లభించాయి. కార్యదర్శి జయ్ షా ప్రత్యేకంగా అభినందించారు. ఇదే సమయంలో, అమరావతి స్టేడియం నిర్మాణంపై ఆయన చేస్తున్న కృషి రాష్ట్ర క్రికెటర్లలో కొత్త ఆశలు నింపింది.ఈ నేపథ్యంలో జరిగిన తాజా ఏ సి ఏ ఎన్నికల్లో సానా సతీష్ బాబు విజయం సునాయాసమని అందరూ భావించినట్టుగానే, ఆయన ఏకగ్రీవంగా మరోసారి కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును సాన సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ తో, చింతపల్లి అర్జున్ తో పాటు కాకినాడకు చెందిన క్రికెట్ అభిమానులు తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు క్రికెట్ అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# అమ్మ టీమ్ లోగో ప్రారంభోత్సవం

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా(కె. గంగవరం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో..ఆగష్టు 16..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రాపురం నియోజకవర్గ కె.గంగవరం మండలంలో గత పది సంవత్సరాలుగా అనేక సహాయక కార్యక్రమాలు చేస్తూ ఫంక్షన్ కార్యక్రమాల్లో మిగిలిన ఆహారాన్ని సేకరించి ఆకలితో బాధపడుతున్న వారికి సలాది ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో అమ్మ టీమ్ సభ్యులు సేవలందిస్తున్నారు. ఈ నేపథ్యంలో ద్రాక్షారామ శ్రీ మాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి సన్నిధానంలో అమ్మ టీమ్ లోగో ప్రారంభించారు . ఈ సందర్భంగా బిజెపి యోమోర్చా అధ్యక్షుడు శ్రీరామ్ మాట్లాడుతూ. .. భవిష్యత్తులో అమ్మ టీం ద్వారా మరిన్ని సేవలు చేయటానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సల్లాది ప్రసన్న కుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో టీమ్ సభ్యులు పాల్గొన్నారు.



# చేనేత రంగానికి పూర్వ వైభవం తెస్తాం- మంత్రి సుభాష్

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం) చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో...ఆగస్టు 16.. నిజం చెపుతాం న్యూస్... చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చి, వారి బతుకుల్లో నూతన వెలుగులు తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శనివారం కె. గంగవరం మండలంలోని అద్దంపల్లి గ్రామంలో చేనేత జౌళి శాఖ అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులతోనూ, చేనేత సంఘాల కార్మికులతోను మంత్రి సుభాష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదట చేనేత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేసిన చేనేత రంగానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జవసత్వాలు తీసుకొచ్చేందుకు మగ్గానికి 200, మరమగ్గానికి 500 యూనిట్లు విద్యుత్ రాయితీని ప్రకటించడంతో నేతనాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత సంఘాల నాయకులు పలు సమస్యలు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. త్రిఫ్ట రుణాలు మంజూరు చేస్తూ ఆప్కో ద్వారా విక్రయాలు మరలా పునరు ద్ధరించేలా చర్యలు చేపట్టడంతో పాటు, డ్రాయల్ లిమిట్ 75% నుంచి 90 శాతానికి పెంచాలని, ఆప్కోలో పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు నేతన్న నేస్తం కింద రూ.25 వేలు ఆర్థిక సహాయాన్ని వెంటనే ఇచ్చేలా కృషి చేయాలన్నారు. వెంటనే మంత్రి సుభాష్ స్పందిస్తూ చేనేత కార్మికులు కూటమి ప్రభుత్వానికి వెన్నెముకగా నిలిచారని వారి సంక్షేమానికి అన్ని విధాలుగా ముఖ్య మంత్రి ప్రత్యేక చొరవతో కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే 50 ఏళ్లు వయసు పైబడిన నేతన్నలకు రూ. 4 వేల పింఛన్ ఇస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై సబ్సిడీ, క్లస్టర్ టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి, చేనేత శాలల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతుందన్నారు. చేనేత కార్మికుల నైపుణ్యం వెలికి తీసే ఉద్దేశంతో నూతన డిజైన్లు దరఖాస్తులు ప్రభుత్వం ఆహ్వానిస్తుందన్నారు. ఒక జిల్లా ఒకే ఉత్పత్తి పథకానికి సంబంధించి కేంద్రం నుండి 26 అవార్డులు ప్రకటించగా మన రాష్ట్రానికి 9 అవార్డులు దక్కాయని వాటిలో 4 అవార్డులు చేనేత రంగానికి సంబంధించి రావడం గర్వకారణమన్నారు. ఎం ఎస్ ఎం



ఈ పార్కులలో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు కేటా యించడం జరిగిందన్నారు. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ నదుపాయం కల్పించి వారి ఆర్థిక ఉన్నతికి వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. వ్యవసాయం తరవాత అత్యధిక మంది చేనేత రంగంపై అధారపడి జీవిస్తున్నారన్నారు. దేశ సామాజిక, ఆర్థిక నుస్థిరాభివృద్ధికి చేనేత పరిశ్రమ ఊతం ఇచ్చిందని, వారి కష్టసుఖాల్లో కూటం ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. స్వతంత్ర భారతంలో చేనేత హస్త కళలకు ప్రాధాన్యత చాలా ఎక్కువన్నారు. నేతన్న కళ్లల్లో సంతోషం వర్షించాలంటే అయా కుటుంబాలు ఆర్థికంగా బలపడాలన్నారు. నాటి చేనేత పరిశ్రమ తక్కువ పెట్టుబడి, స్వల్ప శక్తి వినియోగం, కాలంతో పాటు వస్తున్న మార్పులకు అనుగుణంగా తమ డిజైన్లను మార్చడం లాంటివి సానుకూల అంశాలుగా చేసుకొని మార్కెట్లో డిమాండ్ ఉన్న చేనేత వస్త్రాల తయారీపై దృష్టి పెట్టి జీవనోపాదులను మెరుగు పరుచుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సకాలంలో ఇస్తూ అన్ని విధాలుగా అండగా భరోసాగా నిలు స్తామన్నారు. ఈ కార్యక్ర మంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో ప్రవీణ్ కుమార్, చేనేత జౌళి శాఖ జిల్లా అధికారి పెద్దిరాజు, అభివృద్ధి అధికారి కె.గంగరాజు, సహాయ అభివృద్ధి అధికారి ఏ వెంకటేశ్వరరావు, డిసిసిబి బ్యాంక్ ద్రాక్షారామ బ్రాంచ్ మేనేజర్ మాణిక్యాంబ దేవి, నోడల్ అధికారులు, అద్దంపల్లి, శివల, హసనాబాద్, ఆదివారపు పేట సొసైటీలకు చెందిన చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్యంతోనే స్వాతంత్ర్య ఉద్యమం సాకారం

## - యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) ఆగస్టు 16: -ప్రజా చైతన్యంతోనే స్వాతంత్ర్య ఉద్యమ స్వప్నాలు సాకారం అవుతాయని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ వెంకటేశ్వర్లు తెలిపారు.శుక్రవారం సాయంత్రం కచేరి పేట యుటిఎఫ్ హెూమ్లో రఘుపతి వెంకటరత్నం నాయుడు స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో “78 ఏళ్ల స్వతంత్ర భారతం - స్వప్నాలు - సాకారాలు” అనే అంశంపై సదస్సు నిర్వహించారు.యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వాసంశెట్టి సోనీ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వెంకటేశ్వర్లు ముఖ్యవక్తగా ప్రసంగించారు. వాస్కోడిగామా భారత దేశంలో అడుగుపెట్టిన నాటి నుండి 1857 ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం వరకు బ్రిటిష్ కంపెనీ పాలనపై వివిధ రూపాల్లో ప్రజలు పోరాడారని తెలిపారు. 1947 స్వాతంత్ర సాధన ఉద్యమం అనేక స్రవంతులుగా జరిగిందన్నారు. అనేక మతాలు, కులాలు, సాంప్రదాయాలు , భాషలు కలిగిన ప్రజలంతా మనమంతా భారతీయులమే అనే గొప్ప స్ఫూర్తితో ఉద్యమ సాగించారని పేర్కొన్నారు. వారి ఆకాంక్షలకు అనుగుణంగా భారత రాజ్యాంగం రూపొందించబడినదని తెలిపారు. పాలకులు విఫలమైనప్పుడు



ప్రజా చైతన్యమే దేశాన్ని సరైన మార్గంలో నడిపిస్తుందన్నారు. ఆ విధంగా స్వాతంత్ర ఉద్యమ స్వప్నాలను సాకారం చేసుకోవాని నారాయణ అన్నారు. ఈ సదస్సులో అంబేద్కర్ ఉద్యమ నేత అయితాబత్తుల రామేశ్వరరావు, యుటిఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి జి ప్రభాకర్ వర్మలు తదితరులు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట అమరవీరుల స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంజి సూరిబాబు సదస్సుకు ఆహ్వానం పలుకగా జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి జిఎస్ వర్మ వందన సమర్పణ చేశారు. కొండలరావు అభ్యుదయ గీతాలు ఆలపించారు.

# స్త్రీ శక్తి మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నల్లమిల్లి .

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి నా బెస్ట్ 16 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం: స్వతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు అనపర్తి బస్ స్టాండ్ నుండి ప్రత్యేక పూజలు నిర్వహించి, బాణా సంచా కాల్చి స్త్రీ శక్తి మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణాన్ని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు.యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి,కూటమి నాయకులు, నాయకురాలు స్వయంగా ఉచిత బస్సు టిక్కెట్లను మహిళలకు అందజేశారు, మహిళా ప్రయాణికులతో కలిసి అనపర్తి నుండి బిక్కవోలు వరకు ఉచిత బస్సు ప్రయాణం చేసి బిక్కవోలు శ్రీ లక్ష్మి గణపతి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగాఅనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చిందో ఆ హామీలకు అనుగుణంగా ఒక్కొక్క హామీని అమలు చేసుకుంటూ రావడం జరుగుతుందని,దానిలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలందరికీ



ఉచిత బస్సు ప్రయాణ హామీ నెరవేర్చడం జరిగిందని, ఈ పథకం ద్వారా గ్రామాలలోని మహిళలకు రాకపోకలు మరింత సులభం అవుతాయన్నారు.ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు, గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పెన్సిల్స్ నోట్ బుక్స్ పంపిణి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: ఆగస్టు 16(నిజం చెపుతాం) 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని నాగిరెడ్డిపల్లి,నమాత్ పల్లి,అనాజపురం గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రావి శైలజ సురేష్ రెడ్డి శుక్రవారం స్కూల్ బ్యాగ్స్ పెన్సిల్స్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ...భవిష్యత్తులో విద్య, వైద్యం సంబంధించిన విషయాలలో మా ఈ సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగవర్ధన్ రెడ్డి, నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ చుక్క స్వామి,జంగయ్య,గాదే కరుణాకర్,బొల్లెపల్లి అశోక్,పిట్టల శ్రీశైలం,కొండల్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,శివకుమార్ సెక్రటరీ సుధారమ,ప్రధానోపాధ్యాయులు జంగయ్య,అతికం లక్ష్మీనారాయణ,గునుగుండ్ల శ్రీనివాస్, ఏదునూరు మల్లేశం,పిట్టల




వెంకటేశం,గ్రామ నాయకులు,యువకులు,పాఠశాలల సిబ్బంది,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ జిల్లా కార్యదర్శిగా తడిసిన మల్లారెడ్డి నియామకం

ఆత్మకూర్(ఎం) ఆగస్టు 16(నిజం చెపుతాం) భారతీయ జనతా పార్టీ భువనగిరి జిల్లా కార్యదర్శిగా తడిసిన మల్లారెడ్డి నియామకం అయ్యారు జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ కార్యదర్శి గా తడిసిన మల్లారెడ్డి నియమిస్తూ నియామక పత్రం వారికీ అందజేశారు.ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ నాపైన నమ్మకం తో జిల్లా కమిటీ లో చోటు కల్పించిన జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ కి ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా పార్టీ సిద్ధాంతం కి కట్టుబడి పని చేస్తూ, ప్రజా సమస్యలపై నిరంతరం ఉద్యమాలు చేస్తాం అన్నారు, నా నియామకం కి సహకరించిన జిల్లా ,రాష్ట్ర, మండల నాయకులు కి ధన్యవాదాలు తెలిపారు.




# దేశం గర్వించదగ్గ నాయకుడు అటల్ బిహారీ వాజ్ పేయి”

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 16 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో ఇందూర్ నగరం.భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్బంగా వారి చిత్రపటానికి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు స్వతంత్ర సమరయోధులుగా, క్విట్ ఇండియా ఉద్యమంలో కీలక పాత్ర వహించిన వ్యక్తి భారతరత్న అటల్ జీ దేశం గర్వించదగ్గ నాయకుడని అన్నారు.జాతీయ పునః నిర్మాణం కోసం దేశభక్తి పెంపొందించే రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ లొ క్రియాశీలకంగా పనిచేసారన్నారు.రాజకీయంగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం కోసం దేశ అభివృద్దే లక్షంగా ప్రజా సేవే మార్గంగా ఏర్పాటు చేసిన జన్ సంఘ పార్టీ అధ్యక్షులుగా,తరువాత భారతీయ జనతా పార్టీ ఏర్పాటులో కీలక పాత్ర పోషించి పార్టీ అధ్యక్షులుగా పని చేసారన్నారు.మొదట రెండు ఎంపీ స్థానాలకె పరిమితం ఉన్న పార్టీని ప్రభుత్వం స్వాతహాగా ఏర్పాటు చేసేలాగా కృషి చేసిన గొప్ప రాజనీతి పరుడు అటల్ జీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు.నాగోళ్ళ.లక్ష్మి నారాయణ,బిజెపి నాయకులు మల్లేష్ యాదవ్,మాస్టర్ శంకర్,ప్రభాకర్,కోడూరు నాగరాజు, పుట్టవీరేందర్,హరీష్ రెడ్డి,పంచ రెడ్డి శ్రీధర్,మట్టం పవన్,పవన్ ముందడ,చిరంజీవి, ఇప్పకాయల కిషోర్,లక్కం భూమేష్,మురళి,సుగంధం హరీష్,వెంకట రాములు,నరేష్ గౌడ్,బిజెపి నాయకులు పాల్గొన్నారు.





# కృష్ణాష్టమి సంబరాలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ ఆగస్టు 17( నిజం చెపుతాం) డివిజన్ నియోజకవర్గం సీనియర్ బిజెపి నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి మనుమడు ఆర్య శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా కృష్ణుని వేషాధరణలో అందరినీ ఆనందపరిచాడు ఈ సందర్భంగా ఉప్పల్ ప్రజలకు బిజెపి సీనియర్ నాయకులు శామీర్పేట ధర్మారెడ్డి శు భాకాంక్షలు తెలియజేశారు



# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్"

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 16 (నిజం చెపుతాం): నిజామాబాద్ జిల్లా లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కలెక్టర్ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం ప్రమాదాల నివారణ కోసం జలాల్పూర్ – బడాపహాడ్ మార్గంలో రాకపోకల నిలిపివేత వాహనాల దారి మళ్ళింపు నిజామాబాద్ జిల్లా లో ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పరిస్థితిని స్వయంగా సమీక్షించారు.నిజామాబాద్ నగరం,బోధన్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలతో పాటు వర్ని మండలం జలాల్పూర్ తదితర ప్రాంతాలలో కలెక్టర్ పర్యటించారు. జలాల్పూర్ వద్ద లో లెవెల్ వంతెన పై నుంచి ప్రవహిస్తున్న వరద జలాలను పరిశీలించారు. ప్రమాదాలకు ఆస్కారం లేకుండా జలాల్పూర్ – బడాపహాడ్ మార్గంలో రాకపోకలను నిలిపి వేయించాలని అధికారులకు సూచించారు.ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ట్రాఫిక్ ను దారి మళ్లించాలని అన్నారు. చెరువులు,కాల్వలు, కుంటలు,వాగులలోకి ఎవరు కూడా చేపల వేటకు,ఈత కోసం వెళ్లకుండా కట్టడి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రధాన రహదారులపై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న చోట ఇరువైపులా పోలీసు బందోబస్తు నిర్వహించాలన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం సంభవించడం,ప్రజలు, పశువులు వరదలో చిక్కుకోవడం వంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగానే అప్రమత్తతతో కూడిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రెండు రోజుల పాటు జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసినందున, అధికారులు అందరూ తమతమ కార్యస్థానాలలో ఉంటూ పరిస్థితులను నిశితంగా పర్యవేక్షించాలని హితవు పలికారు.భారీ వర్షాల కారణంగా ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే,వెంటనే సహాయక చర్యలు చేపట్టేలా సన్నద్ధమై ఉండాలన్నారు. కాగా,గోదావరి నదిలోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతున్న దృష్ట్యా, శ్రీరాంసాగర్ పరీవాహక ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపర్లు,గొర్ల కాపర్లు, చేపలు పట్టేవారు,రైతులు, సాధారణ ప్రజానీకం ఎవరు కూడా గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయకూడదని కలెక్టర్ సూచించారు. అంతకుముందు కలెక్టర్ నిజామాబాద్



నగరంలోని బోధన్ రోడ్ స్ట్రామ్ వాటర్ డ్రైనేజీలు పరిశీలించారు. అలాగే,బోధన్ పట్టణంలోని షర్బతి కెనాల్,సరస్వతీ నగర్ ప్రాంతాలలో పర్యటించి, స్థానికంగా నెలకొని ఉన్న పరిస్థితులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి,పోలీస్,రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు పలు సూచనలు చేశారు.వార్డు ఆఫీసర్లు,ఇతర అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి,ఎలాంటి పరిస్థితులు తలెత్తినా సమర్థవంతంగా ఎదుర్కొనేలా సన్నద్ధంగా ఉండాలన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉంటున్న వారిని ఖాళీ చేయించాలని అన్నారు. ప్రమాదాలు జరిగిన తరువాత సహాయక చర్యలు చేపట్టడానికి బదులు, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టడం ఎంతో శ్రేయస్కరమని అధికారులకు సూచించారు.భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,ఏసీపీ శ్రీనివాస్, నిజామాబాద్ మున్సిపల్ ఈ.ఈ మురళీ మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఐ.డీ.ఓ.సీ లో కంట్రోల్ రూమ్ తనిఖీ కాగా,సమీకృత జిల్లా కార్యాలయాలసముదాయంలో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ను కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, వరద ప్రభావిత ప్రాంతాల నుండి ఏమైనా ఇబ్బందులు ఏర్పడినట్లు సమాచరం అందిన వెంటనే అధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు.వర్షాల వల్ల ఇబ్బందులు తలెత్తితే కలెక్టరేట్ లో కొనసాగుతున్న కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్: 08462 – 220183 కు సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.

**- స్వర్ణ ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా కలెక్టర్.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 16 (నిజం చెపుతాం)సారంగాపూర్ మండలంలోని స్వర్ణ ప్రాజెక్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వస్తున్న వరద నీరు, ఇన్ఫ్లో%-%అవుట్ఫ్లో పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

**భారీ వర్షాలతో ప్రాజెక్టులు నిండుతున్నాయి....**

జిల్లాతో పాటు మహారాష్ట్రలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా స్వర్ణ ప్రాజెక్టుతో పాటు గడ్డనవాగు, కడెం ప్రాజెక్టుల్లో భారీగా వరద నీరు చేరుతోందని కలెక్టర్ వెల్లడించారు. దీంతో ప్రాజెక్టుల గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారని వివరించారు.

**లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి....**

ప్రాజెక్టు గేట్లు ఎత్తిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. పశువుల కాపరులు, రైతులు, చేపలు పట్టే మత్స్యకారులు నదీ పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని హెచ్చరించారు.

**ఇబ్బందులు తలెత్తితే కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాలి...**



వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 9100577132 సంప్రదించాలని కలెక్టర్ కోరారు అనంతరం మలక్ చించోలి, వంజర్ గ్రామాల వాగు ప్రవాహాలను పరిశీలించి అధికారులకు, ప్రజలకు పలు సూచనలు చేశారు.ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దారు శ్రీదేవి, ఎంపీడీవో లక్ష్మీకాంత్, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బోసి గ్రామనికి సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్. చిట్యాల ఐలమ్మ మునిమనమరాలు చిట్యాల శ్వేత ఐలమ్మ

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 16 (నిజం చెపుతాం)తానూర్ మండలంలోని బోసి గ్రామంలో చిట్యాల చాకలి ఐలమ్మ విగ్రహానికి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన వార్త తెలుసుకొని చిట్యాల ఐలమ్మ మునిమనమరాలు చిట్యాల శ్వేత ఐలమ్మ రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ సందర్శించారు.ఈసందర్భంగా, ఆమె మాట్లాడుతుబడుగు బల హీనా వర్గాల ఆశ జ్యోతి తెలంగాణ రైతాంగం పోరాట యోధురాలైనా ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు, అదె చోట ఐలమ్మ జయంతి రానున్న సెప్టెంబర్ 26. లోపే కాంస్యం విగ్రహాని ఏర్పాటు చేయాలని అన్నారు. వీరి వెంట రాష్ట్ర రజక సంఘం నాయకులు సుంకేట పోశెట్టి, నిజామాబాద్ జిల్లా



మహిళా సంఘం నాయకురాలు తులసి, గ్రామ మాజీ సర్పంచ్ ఆనంద్ విడిసి సభ్యులు, మహిళలు, తది తరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లపై అధికారులు వేధింపులకు అరికట్టకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేస్తాం"

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగష్టు 16 (నిజం చెపుతాం):- నిజామాబాద్ జిల్లా లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు.బి.ప్రసాద్ డిమాండ్ డిప్యూటీ డిఎంహెచ్వో అంజన పై చర్యలను తీసుకోకుంటే జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 19 న నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తాం రౌండ్ టేబుల్ సమావేశంలో నాయకుల డిమాండ్...ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై సంఘీభావం తెలిపిన సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రమేష్ బాబు.నిజామాబాద్ జిల్లాలో సీఐటీయూ కార్యాలయం లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. ప్రసాద్, సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ లు మాట్లాడుతూ. నిజామాబాద్ జిల్లావ్యాప్తంగా ఆశా వర్కర్ల పైన పని భారం పెంచుతూ అధికారుల వేధింపులు పెరిగాయి. ఉదయం 8 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు ఆశాల తోటి పని చేయిస్తున్నారు. మున్సిపల్ నుండి దోమల మందు కొట్టడానికి వచ్చిన కార్మికులతో కూడా ఆశా వర్కర్ ఇంటింటికి తిరుగుతూ దోమల మందు కొట్టించాలని తర్వాత ఫోటో దిగి పెట్టాలని మరియు ఆశా వర్కర్ ప్రభుత్వ దవాఖానకు డెలివరీని తీసుకెళ్తే కనీసం అక్కడ మౌలిక సౌకర్యాలు కూడా ఉండవు,పేపర్ కేమో రెస్ట్ రూమ్ ఆశలకు అని చెప్పారు,కానీ అక్కడ రూమ్ మాత్రం ఉండదు రెండు రోజులైనా మూడు రోజులైనా అదే దవఖానలో డెలివరీ అయ్యే వరకు ఆమె అక్కడనే ఉండాలి.కుటుంబాలను వదిలేసి ఆశ వర్కర్ అక్కడే ఉంటుంది.జిల్లాలో ప్రభుత్వ లెక్కల ప్రకారం 1000 జనాభాకు ఒక ఆశ వర్కర్ ఉండాలి.కానీ 3000 నుండి 4000 ల జనాభాకు ఒక్క ఆశ మాత్రమే వర్క్ చేస్తుంది. రోజుకు టీవీ పేషెంట్లు 300 పేర్లు ఆన్లైన్లో చేయాలి.తక్కువ చదువు చదువుకున్న వాళ్ళు ఉన్నారు.వారికి చిన్న ఫోన్లు ఇచ్చి ఆన్లైన్ పనులేమో బోలెడు చేయిస్తూ ఉన్నారు. అయినా అక్కడ ఇక్కడ డబ్బులు ఇచ్చి పిల్లలతోటి ఆన్లైన్ ఆశ పనులు చేయించుకుంటున్నారు.వారికి వచ్చే జీతం తక్కువ అందులోకెల్లె వేరే వాళ్ళకి ఇవ్వాలి.ఆన్లైన్ సందర్భంగా. జాబ్ చాట్లోనేమో పనులు వేరు ఆశాలకు ఫీల్డ్ వర్క్ ఉండాలి అనేది చెప్పారు. బుధవారం,శనివారం మాత్రమే ఇమినేషన్ చేయాలి అనేది కానీ ఉదయం నుండి రాత్రి 9 గంటల వరకు వీళ్లతో పని చేయించుకుంటున్నారు. పైనుంచి వేధింపులు గురి చేస్తున్నారు. నిన్న జరిగిన ఘటన చంద్రశేఖర్ కాలనీలో ఒక అధికారెమో నీకు జాకెట్ కుట్టి ఇవ్వాల? అనేది అడుగుతాడు,ఇంకో అధికారి నీకు బైక్ పంపి ఇవ్వాల్నా లేట్ అయినందుకు అనీ అంటారు. గంధం పెట్టుకొని వస్తే ఎందుకు గంధం పెట్టుకున్నారు అని అడుగుతారు.డీఎంహెచ్ఓ దగ్గరికి వెళ్లి మా సమస్యలను పరిష్కరించండి ఆశాలు మానసికంగా ఇబ్బంది పడుతున్నారు అని చెప్పడానికి వెళ్తే ఇప్పుడు రావద్దు మీ టైమింగ్ సరిగ్గా లేదు నాలుగు గంటల తర్వాత రావాలి.ఆశాలు డ్యూటీలు చేయాలి కదా డ్యూటీలో టైం లో మీరు ఎట్లా వస్తారు.మీకు తెలవదా గాజులు పెట్టొద్దని బొట్టు పెట్టొద్దనేది లిఫ్టిక్ పెట్టొద్దనేది అని అన్నారు. పై అధికారులు సమస్యలు వస్తే పరిష్కరించే దిశగా ఉండాలి. కానీ ఆ అధికారులు సమస్యలను సృష్టించే విధంగా ఉంటే ఎవరికి చెప్పుకోవాలి. అధికారులు సమస్యలు చెప్పుకోవడానికి వస్తే







ఓపికతో సహనంతో ఉండాలి. మరియు ఆశ వర్కర్లకు,కనీస వేతనం 18000 వేలు ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించారు. ఉద్యోగ భద్రత లేదు ఈఎస్ఐ- పీఎఫ్ సౌకర్యం లేదు మరణించిన ఆశ వర్కర్లకు కనీసం మట్టి ఖర్చులు లేవు వేదింపుల వల్ల పిట్టలు రాలిపోతున్నట్టు ఆశ వర్కర్లు రాలిపోతున్నారు.ప్రభుత్వానికి ఆశ వర్కర్ల సమస్యలు పట్టవు ? అధికారులకు కనీసం బాధ్యత లేదు? రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ఫిక్స్ వేతనం 18000 అమలు చేయాలని, వేధింపులను అరికట్టాలని పని భారాన్ని తగ్గించాలని,ఈ సమస్యలను పరిష్కారం చేయకుంటే పోరాటాలను ఉదృతం చేస్తామని హెచ్చరించారు.ఇప్పటికైనా నిజామాబాద్ జిల్లా అధికారులు పిలిపించి యూనియన్ తో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తున్న లేనియెడల అధికారుల వేధింపులకు వ్యతిరేకంగా నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాని నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి సంఘీభావం తెలిపిన ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి. శిల్ప లింగం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు.ఏ అనిత,డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు. నరేష్ అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి.పి. స్వర్ణ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజు నాయకులు మాట్లాడుతూ జరిగిన సంఘటన బాధాకరమైన విషయం మీరు చేసే పోరాటాలలో మేము భాగస్వాములు అవుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో సి హెచ్.నర్స,శోభ,స్వప్న,మహాదేవి,కవిత,పద్మ,లలిత,సుమలత, అనీషా బేగం,హనీఫా,లావణ్య,సునీత పాల్గొన్నారు.

# రైతు కష్టంక " నీటి " పాలు

తలమడుగు ఆగస్టు 16 ( నిజం చెపుతాం ప్రతినిధి ): అన్నదాత కష్టం వరదల పాలవుతోంది. ప్రస్తుత ఖరీఫ్‌లో అన్నదాతకు దెబ్బమీద దెబ్బ అన్నట్లు పరిస్థితి తయారైంది. సరైన వర్షం లేదని ఆందోళన చెందిన రైతులు ఇప్పుడు ఆకస్మాత్తు వరదలతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మండలం లో వందల ఎకరాల్లో పంట నష్టపోయిన అన్నదాత కోలుకోలేని స్థితిలోకి కొట్టుమిట్టాడుతున్నాడు. భారీ వర్షం ప్రభావంతో మండలం లో కురిసిన భారీ వర్షాలకు అన్ని రకాల పంటలు ముంపునకు గురైంది. శనివారం సాయంత్రం నుంచి వర్షం ఆగడంతో జిల్లా ప్రజానీకం కొంత ఊపిరి పీల్చుకున్నా ఆకాశం మేఘావృతమై ఉండటంతో లోలోన భయాందోళనకు గురవుతున్నారు ఇప్పటి వరకు ఒక ఎకరాకు దాదాపుగా 30 వేల వరకు ఖర్చు చెయ్యడం జరిగింది అని ఇన్ని రోజుల కష్టాన్ని వర్షం పూర్తిగా చేరిపేసిందని రైతులు కన్నీటి పర్యంతం అయ్యారు దెబ్బతిన్న పంటలను




తక్షణమే అధికారులు నాయకులు పరిశీలించి ఎకరాకు 30 వేల రూపాయలు సహాయము అందించాలని వేడుకుంటున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని రైతులు విన్నవిస్తున్నారు

# షాద్ నగర్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**శ్రీ కృష్ణుడి, గోపికల వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు**

షాద్ నగర్ ఆగస్టు 16 (నిజం చెపుతాం)బీకృష్ణాష్టమి వేడుకలు శనివారం షాద్ నగర్ లో వైభవంగా జరుపుకున్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని నియోజకవర్గంలోని కొందుర్గు, చౌదరి గూడెం, కేశంపేట, నందిగామ, కొత్తూరు, ఫరూఖ్ నగర్ మండలాలతో పాటు షాద్ నగర్ పట్టణంలోని పలు ఆలయాల్లో భక్తి, శ్రద్ధలతో పూజలు నిర్వహించి నైవేద్యాలను సమర్పించారు. హిందువులు అత్యంత ఘనంగా జరుపుకునే పండగలలో ఒకటి కృష్ణాష్టమి. శ్రీ మహా విష్ణువు అవతారం అయిన శ్రీ కృష్ణుడి పుట్టినరోజే.. శ్రీకృష్ణ జన్మాష్టమి. ఏటా శ్రావణ మాసం కృష్ణ పక్షంలోని అష్టమి తిథి రోహిణి నక్షత్రం రోజు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయా పాఠశాలల్లో శ్రీకృష్ణుని జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పాఠశాలలో చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా గోపికల వేషధారణలతో కోలాటం నృత్యాలతో వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు శ్రీకృష్ణుని,



గోపికల వేషాధరణతో ఉట్టికొట్టె కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు ఉట్టికొట్టె కార్యక్రమంలో ఎంతో సంతోషంగా పాల్గొన్నారు. చిన్నారుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు చూపరులను ఆకట్టుకున్నాయి. అదేవిధంగా ఇళ్లలో చిన్నారులను గోపిక, కృష్ణుడిగా ముస్తాబు చేసి తల్లిదండ్రులు మురిసి పోయారు. అదేవిధంగా పలుచోట్ల ఉట్టి కొట్టే వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీంతో అంతటా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

# నగరం లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

సోమాజిగూడ, ఆగస్టు 16(నిజం చెప్తాం): నగరంలో మూలములాన శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రతి ఇంట స్వయంగా కృష్ణుడే వచ్చి నట్టింట్లో తిరిగినట్లు పిల్లలని కృష్ణుడిల తయారుచేసుకొని, యశోదాదేవి ల మురిసిపోతారు ప్రతి తల్లి, కృష్ణుడికి ఇష్టమైన వెన్న, పిల్లనగోవి,నెమలిపించం, ఆవు దూడల మధ్యన కూర్చోబెట్టి ఫొటోలు దింపి తన పిల్లాడిలోనే కృష్ణుడిని చూసుకొని ముద్దాడుతారు.



# మహారాణి అవంతి బాయిజీ 194వ జయంతి...

గండిపేట్, ఆగస్టు16( నిజం చెపుతాం): స్వాతంత్ర్య సమరయోధురాలు వీర వనిత మహారాణి అవంతి భాయిజీ ని ఏనాడు జాతి మరువబోదని గోషామహల్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి. రాజా సింగ్ అన్నారు. జుమ్మెరత్ బజార్ లోని స్వాతంత్ర్య సమరయోధురాలు వీర వనిత మహారాణి అవంతి భాయ్ 194వ జయంతి ని పురస్కరించుకుని విగ్రహానికి శనివారం ఉదయం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు మహిళలు కూడా పాల్గొన్నారు.



# అధర్మం ఎంత బలంగా ఉన్నా అది తాత్కాలికమే: జగన్

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా వైసీపీ అధినేత జగన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర ట్వీట్ చేశారు. అధర్మం ఎంత బలంగా ఉన్నా అది తాత్కాలికమని ఆయన పేర్కొన్నారు. ధర్మం ఎంత నెమ్మదిగా ముందుకెళ్లినా అది శాశ్వతం అని చెప్పారు. శ్రీకృష్ణుని జీవితం దీనికి నిదర్శనమని అన్నారు. ఈ కృష్ణాష్టమి మీకు శాంతిని, ప్రేమను, విజయాన్ని తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.



# రోగులకు.. పండ్లు బ్రెడ్ పంపిణీ



చర్ల ఆగస్టు 16( నిజంచెపుతాం) చర్ల ప్రభుత్వ ఆసుపత్రిలోరోగులకు వైద్య అధికారి డాక్టర్.కాంత్ ఆధ్వర్యంలో శనివారం చర్ల రైతు క్లబ్ చైర్మన్ కొత్తపల్లి రామాంజనేయులు పొలిన లంక రాజు సోయం రాజారావు రోగులకు పండ్లు బ్లడ్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాకి అనిల్ పంజా రాజు గార చంటి తదితరులు పాల్గొన్నారు

# భద్రాద్రి జిల్లా నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు



భద్రాచలం ఆగస్టు 16 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:నాలుగో తరగతి ఉ ద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పులికంటి వెంకటేశ్వర్లు సమక్షంలో తెలంగాణ పంచాయతీ రాజ్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం భద్రాచలం సమితి యూనిట్ నూతన కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల, మండలాలలో పనిచేస్తున్నటువంటి నాలుగో తరగతి ఉ ద్యోగులందరూ పాల్గొని ఈ క్రింది వారిని ఎన్నుకోవడం జరిగింది తెలియజేశారు.అధ్యక్షులుగా పెరుమాళ్ళ అజయ్ కుమార్, కార్యదర్శిగా కె సందీప్, అసోసియేట్ అధ్యక్షులుగా మడివి రత్తమ్మ, ఉపాధ్యక్షులుగా కే లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా ఎన్ మోహన్ రావు, కోశాధికారిగా జి సుబాకర్, కో ఆప్షన్ సభ్యులుగా కే యూసుఫ్, మహిళా అధ్యక్షురాలుగా బి. అనిత, కార్యదర్శిగా ఎస్ స్వాతి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సాయి సంతోష్ బంగారం షాప్ దొంగతనం కేసులో మరో ఇద్దరు దొంగలు అరెస్ట్ ఏ4 మాలిక్ మొల్ల, ఏ6 అమర్ భట్

ఆగస్టు 16 సూర్యాపేట నిజం చెపుతాం సుమారు 60 లక్షల విలువైన అరకిలో భంగారు (554 గ్రాముల) ఆభరణాలు,రూ.92,500/- వేల నగదు స్వాదినం.జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలు కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ గారు. కేసు వివరాలు : సూర్యాపేట పట్టణంలో జులై నెలలో 21వ తారీకు ఆదివారం రాత్రి బంగారం షాపులో బంగారం దొంగతనం జరిగింది 2.5 కేజీల బంగారం, డబ్బులు దొంగతనం జరిగినట్లు షాపు యజమాని ఇచ్చిన ఫిర్యాదుపై సూర్యాపేట 2వ పట్టణ పోలీస్ స్టేషన్ నందు నేరం సంఖ్య 266/2025 ప్రకారం దొంగతనం కేసు నమోదు చేసి ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాటు చేసి దర్యాప్తు చేయడం జరిగినది. దీనిలో భాగంగా జులై నెల 27వ తేదిన సూర్యాపేట పట్టణంలో అనుమానాస్పదంగా ఉన్న ఖమ్మం పట్టానికి చెందిన 30 సం.రాల ఏ7 యశోద అనే మహిళను అరెస్టు చేసి 14 తులాల బంగారం స్వాధీనం చేసుకోవడం జరిగినది. యశోద ఒప్పుకోలు ప్రకారం మొత్తం 7 గురు నిందితులు నేరంలో బాగమైనట్లు గుర్తించడం జరిగినది. యశోద ఇప్పుకోలు, సాంకేతిక ఆధారాలతో ఈకేసులో నేపాల్ కు చెందిన ఏ1 ప్రకాష్ అనిల్ కుమార్ తో సహా నేపాల్ కు %ూా%6 నిందితుడైన అమర్ భట్ట్, వెస్ట్ బెంగాల్ కు చెందిన దొంగలు ఉన్నట్లు గుర్తించి సూర్యాపేట సబ్ డివిజన్ డి.ఎస్.పిఆధ్వర్యంలో పోలీసు బృందాలు దర్యాప్తు చేయడం జరిగినది. దీనిలో భాగంగా ఉన్నతాధికారుల అనుమతుల ప్రకారం పోలీసు ప్రత్యేక బృందాలు బీహార్, జార ండ్, వెస్ట్ బెంగాల్ రాష్ట్రాల్లో, నేపాల్ సరిహద్దుల్లో దొంగల కోసం దర్యాప్తు చేయడం, వెతకడం జరిగినది. అందుబాటులో ఉన్న సమాచారం, సాంకేతికతను ఆధారాలను సద్వినియోగం చేసుకుని వెస్ట్ బెంగాల్ రాష్ట్రం దక్షిన్ దినాజ్ పుర్ జిల్లా, భైహోర్ విలేజ్, స్కూల్ పరహ పోస్ట్, బికహర్ మండలం, తపన్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఏ4 మాలిక్ మొల్ల అనే దొంగను 11/08/2025 రోజున అతని స్వగ్రామం భైహోర్ నందు అరెస్టు చేయడమం జరిగినది. అలాగే నేపాల్ కు చెందిన ఏ6 నిందితుడు అమర్ భట్ ను ఖమ్మం పట్టణంలో



అదుపులోకి తీసుకుని రూ.5 వెలు నగదు సీజ్ చేయడం జరిగినది, ఏ6 అమర్ భట్ ఖమ్మం లో ఆశ్రయం ఇవ్వడం, సూర్యాపేటలో రక్కీ చేయడంలో సహాయంగా ఉన్నాడు. %ూా%4 మాలిక్ మొల్ల నిందితున్ని నిభందనలు ప్రకారం తపన్ పోలీస్ స్టేషన్ పోలీసుల సహాయంతో, సాక్షుల సంక్షేమంలో అరెస్టు చేసి అతని వద్ద నుండి సుమారు రూ.60 లక్షల విలువగల అరకిలో (554 గ్రాముల) బంగారు ఆభరణాలు రూ.87,500/- నగదు స్వాధీనం చేసుకోవడం జరిగినది. వెస్ట్ బెంగాల్ బలార్ ఘట్ నందు జిల్లా కోర్టులో న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టి 7 రోజుల పోలీసు కస్టడీకి అనుమతి తీసుకుని నిందితుల రాష్ట్రాల బదిలీ (ట్రాన్సిట్) నిభందనల ప్రకారం సూర్యాపేట కు తీసుకుని రావడం జరిగినది. ఇతనిని విచారించగా నేపాల్ కు చెందిన ఏ1 ప్రకాశ్ అనిల్ కుమార్, నేపాల్ కు చెందిన ఏ2 కడక్ సింగ్ అహుల్ వాలియ, నేపాల్ కు చెందిన ఏ3 పురన్ ప్రసాద్ జోషి, వెస్ట్ బెంగాల్, మల్దా జిల్లా కు చెందిన ఏ5 జషిముద్దీన్ లతో కలిసి సూర్యాపేట జిల్లా కేంద్రంలో రెక్కి చేసుకుని ఎం.జి రోడ్డు నందు గల సాయి సంతోషి జ్యువెలరీ షాప్ వెనుకభాగంలో గ్యాస్ కట్టర్ టి బాత్ రూం గోడకు కన్నం చేసి దొంగతనానికి పాల్పడి బంగారం, నగదు దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. అనంతరం కిరాయికి తీసుకున్న ఇంటికి వెల్లి దొంగతనం చేసిన సొత్తును 5 భాగాలుగా పంచుకుని ఏ-7 యశోధ మహిళకు, ఏ-6 అమర్ భట్ ఖర్చుల కోసం కొంత బంగారం, డబ్బు ఇచ్చి అక్కడి నుండి వెళ్ళిపోయాము అని ఒప్పుకున్నాడు. ఏ4 మాలిక్ మోల్లా ఒప్పుకోలు ప్రకారం వివరాలు కేసు నందు నమోదు చేసి ఈరోజు కోర్టు నందు హాజరుపరిచి, రిమాండ్ కు పంపడం జరిగినది. నేపాల్ కు చెందిన ఏ1 అనిల్ కుమార్, ఏ6 అమర్ భట్ లు ఇద్దరు ఖమ్మంలో గుర్కా గా పని చేస్తూ వచ్చే సంపాదన చరిపొక పలు చేయాలని నిర్ణయించుకుని ఖమ్మంలో దొంగతనాలు చేసి కేసుల్లో జైలుకు వెళ్లారు. సూర్యాపేట లో రెక్కీ చేసి దొంగతనానికి పాల్పడ్డారు.తదుపరి నిందితుల కోసం పోలీసు ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి, త్వరలో నిందితులను పట్టుకుని సొత్తు రికవరీ చేస్తాము.కొత్తవారు వచ్చినప్పుడు ఇండ్లలో ఆశ్రమం ఇవ్వడం, ఇండ్లు కిరాయికి ఇవ్వడం చేయవద్దు వారి పూర్తి వివరాలు తెలుసుకోవాలి వారి గుర్తింపు కార్డులను తనిఖీ చేసుకోవాలని ప్రజలను జిల్లా ఎస్పీ గారు. జిల్లావ్యాప్తంగా ఫింగర్ప్రింట్ స్కానర్లతో అనుమానితులను తనిఖీ చేస్తున్నామని ఎవరైనా పాత నేరస్తులు ఉంటే వారి యొక్క పూర్తి వివరాలు స్కానర్ లో నమోదయి ఉంటుందని ఎస్పీ గారు అన్నారు.ఈ కేసులో పర్యవేక్షణ చేసిన డి.ఎస్.పి ప్రసన్న కుమార్ ను, బాగా పని చేసిన సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, సి సి ఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సిసిఎస్ హరికృష్ణ, పెనపహాడ్ ఎస్. ఐ గోపికృష్ణ, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, కృష్ణ, శ్రీనివాస్, పాలకీడు సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్ లను రివార్డ్ తో అభినందించడం జరిగినది.

**రికవరీ చేసిన బంగారం, నగదు వివరాలు...**

సుమారు 60 లక్షలు విలువైన 554 గ్రాముల బంగారూ ఆభరణాలు.

రూ.92,500/- (ఏ4 వద్ద రూ.87,500/- , ఏ6 వద్ద రూ.5 వేలు)

ఏ-2 కడాక్ సింగ్ అలియాస్ కడాక్ ఆహులిహలి నేపాల్. ఇతను పరారీలోనే ఉన్నాడు

ఏ3 పురన్ ప్రసాద్ జోషి, రాయల్ నేపాల్ పరారీలో ఉన్న వ్యక్తి

ఏ4 మాలిక్ మొల్ల, వెస్ట్ బెంగాల్ రాష్ట్రం దక్షిన్ దినాస్ పుర్ జిల్లా, భైహోర్ విలేజ్, స్కూల్ పరహ పోస్ట్, బికనూర్ మండలం, తపన్ పోలీస్ స్టేషన్.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న సిపిఎం కార్యకర్తలు, నాయకులు





పాలేరు, ఆగస్టు 16 ( నిజం చెపుతాం న్యూస్ )ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నుండి కొలికపొంగు రామరావు ఆధ్వర్యంలో పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలోకి వస్తున్న వారికి నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాలేరు నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవింద రావు, కట్టెకొల నాగార్జున, జల్లేపల్లి నాగేశ్వరరావు, వంగూరి వెంకటేశ్వర్లు, వంగూరి ఉపేందర్, వంగూరి రాములు, వంగూరి నాగేశ్వరరావు, కొలికపొంగు సురేష్, గుగ్గిళ్ల మాధవరావు,కడియాల నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ కేంద్రంగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల స్కాంమ్ లో ఆరుగురు అరెస్ట్..

(నిజం చెపూతాం న్యూస్ ఆగస్ట్ 16 సూర్యాపేట జిల్లా కోదాడ మండలం. )ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్

- చెక్కులు లబ్ధిదారులకు చేరకుండా అక్రమాలకు పాల్పడ్డ 6 గురు నిందితుల అరెస్ట్.
- రూ.9.30 లక్షలు స్వాధీనం
- 8 చెక్కులు స్వాధీనం.

అరెస్ట్ చేయబడిన కేసు వివరములు...

%జతీ. చీశీ. 251/2025 ఖ/o% 61 (2),318(4), 319(2), 338,340 (2) బి ఎన్ ఎస్ ఆఫీస్,కోదాడ పోలీస్ స్టేషన్ సూర్యాపేట డిస్టిక్.

నిందితుల వివరములు....

1) చెడపంగు నరేష్, వయసు: 30 సం,,లు, కులం యస్ సి మాదిగ, వృత్తి: ప్రయివేటు ఉద్యోగ%శీ%, అంజని సిమెంట్ కంపెనీ, నివాసం: దొండపాడు గ్రామం, చింతలపాలెం,

2) మర్ల వీరబాబు,, 34 సం,,లు, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, %=/శీ% వేపల మాదారం గ్రామం మేళ్లచెరువు మండలం,

3) ఉప్పుల మధు, వయస్సు: 35 సం,,లు, కులం: యాదవ్, వృత్తి: వ్యవసాయం, %=/శీ% సర్వారం గ్రామం మోతే మండలం,

4) సురగాని రాంబాబు, వ,, 34 సం,,లు, కులం: గౌడ్, వృత్తి: వ్యవసాయం, %=/శీ% నారాయణగూడెం గ్రామం, మునగాల మండలం,

5) గుంటుక సందీప్, వ,,34 సం,,లు, కులం: ముదిరాజ్, వృత్తి: శాసన మండలి లో ఔట్ సోర్స్ లో కంప్యూటర్ ఆపరేటర్ ,%=/శీ% బతుకమ్మ కుంట, అంబర్ పేట %చీ/శీ% రంగశాయిపేట, వరంగల్,

6) రంగిశెట్టి వెంకట రావు, వ,, 30 సం,,లు, కులం: మున్నూరు కాపు, వృత్తి: ప్రైవేట్ జాబ్, %=/శీ% రామాపురం గ్రామం మేళ్లచెరువు మండలం.జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు.

స్వాధీనము చేసుకున్న ఆస్తి వివరములు....

1) రూ. 9,30,000/- నగదు , 2). 5 సెల్ ఫోన్లు , 3). 6 వాడని చెక్కులు.

(44 చెక్కుల మొత్తం విలువ : రూ. 15,83,500/- అందులో విత్ డ్రా కానీ 8 చెక్కుల విలువ రూ. 2,20,500/- విత్ డ్రా చేసిన 36 చెక్కుల విలువ రూ. 13,63,000/- మొత్తం ఫేక్ లబ్దిదారులకు కమిషన్ రూప%శీ%లో ఇచ్చినవి నగదు. 1,18,000/- నేరస్థుల నుండి రికవరి చేసిన నగదు రూ. 9,30,000/- %ూా%-1 వద్ద నుండి రూ.1,40,000/- , %ూా%-2 వద్ద నుండి రూ.90,000/- %ూా%-3 వద్ద నుండి రూ.2,50,000/- %ూా%-4 వద్ద నుండి రూ.2,50,000/- %ూా%-5 వద్ద నుండి రూ.2,00,000/-).నేర విధానము కోదాడ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారి క్యాంప్ ఆఫీసు నందు సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గా పని చేసే చెడపంగు నరేష్, మరియు మాజీ ఎమ్మెల్యే శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ గారి వద్ద ప్రైవేట్ పిఏ లు గా పని చేసిన మర్ల వీరబాబు, ఉప్పల మధులు వద్దనే ముఖ్య మంత్రి సహాయ నిధి సంబంధించిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కలిగి మర్ల వీరబాబు, ఉప్పల మధు లు పర్యవేక్షించేవారు. 2023 సం,, నవంబర్ నెలలో జనరల్ ఎలెక్షన్ కోడ్ వస్తున్నది చూసి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసు నందు పని చేసిన నరేశ్, వీరబాబు, మధు, మరియు వారి వెంట తిరిగే సూరగని రాంబాబు దురుద్దేశంతో కొన్ని వివిధ పేర్లతో ఉన్న 44 సీఎంఆర్ఎఫ్ చెక్ లను ప్రక్కన పెట్టి అట్టి చేక్కులను వారు రీవాలిడేషన్ చేయించుకొని అదే పేర్లతో ఉన్నవేరే వ్యక్తులను చూసుకొని వారి అకౌంట్ లో డబ్బులు జమ చేయించి తీసుకోవాలని పథకం పన్నినారు, అట్టి పథకం లో బాగంగా 44 చెక్కులను వారికి తెలిసిన శాసనమండలి లో కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న గుంటుక సందీప్ అనే వ్యక్తి ద్వారా రివాలిడేషన్ చేయించి అదే పేర్లతో ఉన్నవారిని చూసుకొని వారి యొక్క అక్కౌంట్లో చెక్కులు జమ చేయించి అట్టి డబ్బులను లబ్ది దారులకు చెందకుండా నకిలీ అక్కౌంట్స్ ద్వారా డబ్బులు డ్రా చేయగా వచ్చిన డబ్బులు అందరు కలిసి పంచుకున్నారు. చెడపంగు నరేష్



తన స్నేహితుడు అయిన రంగిశెట్టి వెంకట రావు అక్కౌంట్ ద్వారా డబ్బులు డ్రా చేసే వాడు, గుంటుక సందీప్ నుండి డ్రా చెయ్యని 6 చెక్కులు, వారు నేరానికి వాడిన సెల్ ఫోన్లు 5, నకిలీ అక్కౌంట్స్ ద్వారా ఖర్చులు పోగా మిగిలిన రూ. 9,30,000/- నగదు స్వాదీన%శీ% చేసుకోవడం జరిగినది, మోసం చేసి బ్యాంక్ ల నుండి డ్రా చేసిన డబ్బులు రూ. 13,63,000/-రూపాయల విలువ ఉ ండును, అరెస్ట్ చేసిన ముద్దయులను రిమాండ్ కు తరలించబడును. మాజీ ఎమ్మెల్యే అధ్వర్యంలో లబ్దిదారులు ధరకాస్తు చేసుకున్నారు, క్యాంప్ కార్యాలయం నందు పని చేసే ప్రవేట్ వ్యక్తులు వారి స్వలాభం కోసం వ్యక్తుల పేర్లు మార్చి మాజీ ఎమ్మెల్యేకి తెలియకుండా అక్రమంగా వేరే వ్యక్తుల పేర్లు మీద చెక్కులు డ్రా చేసి ఈ నేరానికి పాల్పడ్డారు, ఇట్టి సీఎంఆర్ఎఫ్ చెక్కుల కేసును త్వరితగతంగా ఛేదించడం లో పర్యవేక్షణ చేసిన డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, చాకచక్యత ప్రదర్శించన కోదాడ టౌన్ ఇన్స్పెక్టర్ %ఖ%. శివ శంకర్, ఎస్సై హనుమ నాయక్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సిసిఎస్ హరికృష్ణ,, హెడ్ కానిస్టేబుల్ కర్ణాకర్, , శ్రీనివాస్, సైదులు, ఆనంద్, మల్లేష్, సతీష్, శివ కృష్ణ, ప్రభాకర్, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, కానిస్టేబుల్స్ యల్లా రెడ్డి, సతీశ్ నాయుడు, రాంబాబు లను సూర్యాపేట జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపీఎస్ గారు ఈ సందర్భంగా అభినందించడం జరిగినది, ఇట్టి కేసులను ఛేదించిన సిబ్బందికి ఎస్ పి గారు రివార్డ్స్ అందించారు.

# బీటీపీఎస్ వద్ద కొమురం భీం విగ్రహ ఆవిష్కరణ

**- రాష్ట్ర మంత్రి దనసరి సీతక్క**

**- కొమురం భీం ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి**

**%-% మంత్రి సీతక్క**

**- ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు,**

**- మాజీ జడ్పీ చైర్మన్ చందా లింగయ్య**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీటీపీఎస్ పరిసరాలలో వీర శహీదుడు కొమురం భీం విగ్రహాన్ని రాష్ట్ర మంత్రి సీతక్క ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు, మాజీ జడ్పీ చైర్మన్ చందా లింగయ్య పాల్గొని ప్రజలతో కలిసి నివాళులు అర్పించారు.ఆదివాసీ హక్కుల కోసం పోరాడిన కొమురం భీం త్యాగాలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని మంత్రి సీతక్క పేర్కొన్నారు. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యువత మేలుకో.. డ్రగ్స్ ని తరిమేద్దాం

**- నాగారం సర్కిల్ సిఐ నాగేశ్వరరావు**

**- డ్రగ్స్ వినియోగం, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్, ప్రాణాంతకం**

**- ప్రభుత్వ ఉపాధ్యాయులు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్**

నాగారం ఆగస్టు 16. నిజం చెపుతాంయువత మేలుకో డ్రగ్స్ ని తరిమేద్దాం అని నాగారం సర్కిల్ సీఐ నాగేశ్వరరావు అన్నారు. శనివారం నాగారం మండలం నాగారం ఎక్స్



రోడ్లో డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినారు. డ్రగ్స్ మహమ్మారి వేషధారణలతో ప్రభుత్వ ఉ పాధ్యాయులు, సామాజిక కార్యకర్త రాచకొండ ప్రభాకర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం, ఆన్లైన్ గేమ్స్, బెట్టింగ్, ప్రాణాంతకమని ఆయన అన్నారు. నేటి యువత మాదక ద్రవ్యాల బారిన పడి భవిష్యత్తుని అంధకారం తీసుకోవద్దని తెలిపారు. నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాగారం ఎస్ఐ ఐలయ్య, పోలీస్ స్టేషన్ సిబ్బంది, వాహనదారులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా వెల్వర్తి ఏఈఓ



వలిగొండ ఆగస్టు 16 (నిజం చెపుతాం) 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో వలిగొండ మండల వెల్వర్తి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా వ్యవసాయ శాఖలో ఉత్తమ సేవలకు గాను పి. సాయి కి శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కలెక్టర్ హనుమంతరావు చేతులమీదుగా ప్రశంసాపత్రం అందుకోవడం జరిగింది.

# తెలంగాణ రాష్ట్రంలో వచ్చేనెలనుంచి రేషన్ బియ్యం బ్యాగ్ లలో సరఫరా




భద్రాచలం ఆగస్టు 16 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ ప్రభుత్వం రేషన్ కార్డుదారులకు శుభవార్త చెప్పబోతోంది. రాష్ట్రంలో రేషన్ పంపిణీని సెప్టెంబర్ నెల నుంచి పునఃప్రారంభించనున్నారు. మూడు నెలల రేషన్‌ను ముందుగానే పంపిణీ చేసిన కారణంగా ఆగస్టు వరకు రేషన్ డిపోల్లో సరఫరా నిలిచిపోయింది. ఇప్పుడు సెప్టెంబర్ నుండి మళ్లీ బియ్యం పంపిణీ మొదలవుతుంది. ఈసారి రేషన్ తీసుకునే వారికి ప్రత్యేక బహుమతిగా ఉచితంగా రేషన్ బ్యాగులు అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈ బ్యాగుల్లో సన్న బియ్యం నింపి ఇస్తారు. బయట మార్కెట్‌లో రూ.50 వరకు విలువ చేసే ఈ బ్యాగులు పూర్తిగా ఉచితంగానే రేషన్ కార్డుదారులకు అందజేస్తారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల వివరాలు కూడా ఈ బ్యాగులపై ముద్రించారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు ఉంటాయి. అలాగే ఇందిరమ్మ అభయ హస్తం పేరుతో ఆరు గ్యారంటీల వివరాలను కూడా ఈ బ్యాగులపై స్పష్టంగా ముద్రించారు. రాష్ట్రంలోని అన్ని రేషన్ డిపోలకు ఈ ప్రత్యేక బ్యాగులు ఇప్పటికే చేరాయని అధికారులు తెలిపారు. దీంతో రాబోయే నెల నుండి రేషన్ బియ్యంతో పాటు ఉచిత బ్యాగులు కూడా లభ్యమవనున్నాయి.

# మల్కాపూర్ లోతట్టు ప్రాంతలలో.. పర్యటించిన ఎమ్మెల్యే



రామగుండం ఆగస్టు 16, (నిజం న్యూస్) రామగుండం కార్పొరేషన్ మల్కాపూర్ పరిసర ప్రాంతాలలో.. ఎమ్మెల్యే పర్యటించారు. ఉదయం 9 గంటల నుంచి, పారిశ్రామిక ప్రాంతంలోని శివారు,లోతట్టు ప్రాంతాలలో ఆయన అధికారులతో కలిసి పర్యటించారు.తీవ్ర వర్షం లోను అధికారులతో కలిసి, కార్పొరేషన్ లోని సమస్యాత్మక ప్రాంతాలను ఆయన పర్యవేక్షించారు. ప్రధానంగా..ప్రధాన మురికి కాలువలు,కల్వర్టులు, బ్రిడ్జిల వద్ద పరిస్థితిని పర్యవేక్షించారు.మల్కాపూర్ శివారులో ఉన్న కల్వర్టు వద్ద వరద నీరు నిల్వ ఉండ కుండా..కాలువలో వెళ్తోందని,దీంతో అక్కడి ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారుఅయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో.. ఇక్కడికి కల్వర్టు వద్ద వర్షా కాలంలో తీవ్ర ప్రమాద పరిస్థితులు ఉండేవని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం ఎక్కడికక్కడ డ్రైనేజీల నిర్మాణం చేపట్టడం వల్ల,ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు.స్వయంగా అధికారులతో కలిసి,అన్ని ప్రాంతాలను పరిశీలించారు. ఇబ్బందులు ఉంటే వెంటనే పరిష్కరించాలని, అధికారులను ఆదేశించారు.ఆయా కాలనీలలో ఉన్న ప్రజలను నేరుగా కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో..ఏ ఒక్కరు ఇబ్బంది పడాల్సిన అవసరం లేదని,ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ సర్కారు ప్రజలకు నిరంతరం అండగా, అందుబాటులో ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

# ప్రాచీన గ్రంధాలయాలని పరిరక్షించాలి

**- తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయాల సంఘం ప్రధాని కార్యదర్శి డాక్టర్ చేగోని రవికుమార్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ ఆగస్టు 16 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం తెలంగాణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ల గ్రంథ పాలకుల బృందం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రాచీన గ్రంథాలయాలైన కుక్కునూరు, బూర్గంపాడు, భద్రాచలం, దుమ్ముగూడెం ప్రాచీన గ్రంధాలయాలను డాక్టర్ విజయ్ కుమార్, ఖమ్మం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, డాక్టర్ మాతంగి యాకుబ్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోదాడ, డాక్టర్ దుర్గాప్రసాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్, డాక్టర్ మల్లేష్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం, డాక్టర్ రవి కుమార్ ప్రభుత్వ సిటీ కళాశాల హైదరాబాద్ సందర్శించటం జరిగింది. చరిత్ర వారసత్వ సంపద కలిగిన ఇలాంటి గ్రంథాలయాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉన్నదనీ, వాటిలో దేశోద్ధారక గ్రంథాలయం కుకునూరు 1924వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా బూర్గంపాడు విష్ణువర్ధన్ ఆంధ్ర భాషా నిలయం 1925వ సంవత్సరంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఒకనాడు ఈ గ్రంథాలయాలు చైతన్య కేంద్రాలుగా వెలుగింది అనేక ఉద్యమాలకు నాంది పలికాయి. 1962 తర్వాత ఈ గ్రంథాలయాలను ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నది. 1982వ సంవత్సరంలో నూతన గ్రంథాలయ భవనాలు ఏర్పాటు చేయడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు ఈ ప్రాంతంలో ఉన్న యువకులకు విద్యార్థులకు ముఖ్యంగా గిరిజన ప్రాంత ప్రజలకు సేవలు అందిస్తున్నాయి. అయితే నేటి పాఠకులకు అనుగుణంగా గ్రంథాలయాలను అభివృద్ధి చేయవలసిన బాధ్యత ఉన్నదని సాంకేతిక పరిజ్ఞానం జోడించి గ్రంథాలయాల సేవలను పాఠకులకు అందించాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ఈ గ్రంథాలను ఉన్నతీకరించి గిరిజన ప్రాంత విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తూ నూతన సేవలను అందించవలసిన అవసరం ఉన్నది.



# గని ప్రమాదంలో మరణించిన కార్మికుల డిపెండెంట్ లకు(తగిన ఉద్యోగం)సూటబుల్ జాబ్ ఇవ్వాలి..



రామగుండం ఆగస్టు 16, (నిజం న్యూస్) యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇస్తామని ఒప్పుకొని ఇవ్వక పోవడం సరైన విధానం కాదు. ప్రత్యేక కేసుగా..పరిగణించి సూటబుల్ జాబ్ ఇవ్వాలి.లేకుంటే ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలు చేపడతాం.గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు.సింగరేణి లో అకస్మాత్తుగా జరిగే గని ప్రమాదాల్లో ఎవరైనా కార్మికులు మరణిస్తే వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి సూటబుల్ జాబ్ ఇస్తామని ఒప్పుకొని రెండు సంవత్సరాలు గడిచినా ఇంత వరకు వారికి యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇవ్వకుండా వారిని మానసికంగా వేదింపులకు గురి చేయడం దుర్మార్గమైన చర్య అని,వారికి వెంటనే యాజమాన్యం స్పందించి ఒప్పుకున్న ప్రకారం యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇవ్వాలని గుర్తింపు సంఘం ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి వై.వి.రావు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా..ఆయన మాట్లాడుతూ,2023 జూలై 25 న,రెండవ షిఫ్ట్ లో అడ్రియాల ఏరియా పరిధిలో ఉన్న అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్టు మైన్ లో జరిగిన ప్రమాద సంఘటన లో బూర్ల సారయ్య అనే కార్మికుడి కి ఓస్ పైపు చెస్ట్ కు తగిలి అక్కడికక్కడే మరణించడం జరిగిందని,ఆనాడు ఏఐటియుసి యూనియన్ సారయ్య కుమారుడికి సూటబుల్ జాబ్ ఇచ్చేవరకు,డెడ్ బాడీ తీయమని మేనేజ్మెంట్ కు చెప్పడం జరిగిందని,అప్పటి ఏ.పి.ఏ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర రావు సారయ్య కుమారుడుకి,సూటబుల్ జాబ్ ఇస్తామని ఒప్పుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.ఇప్పటికీ రెండు సంవత్సరాలు గడిచిన..ఈరోజు వరకు సారయ్య కుమారుడి కి యాజమాన్యం సూటబుల్ జాబ్ ఇవ్వలేదని,ఆయన ఆరోపించారు.అతనికి సూటబుల్ జాబ్ ఇవ్వలేదని తెలుసుకునిసారయ్య ఇంటికి వెళ్లి వివరాలు తెలుసుకొని యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని వారి కుటుంబ సభ్యులకు చెప్పడం జరిగిందని ఆయన అన్నారు.యాజమాన్యం ఇప్పటికైనా స్పందించి సారయ్య కుమారునికి సూటబుల్ జాబ్ ఇవ్వాలని,లేనిపక్షంలో తర్వాత జరిగే పరిణామాలకు మేనేజ్మెంట్ పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుంది అని ఆయన హెచ్చరించారు.

# పాలేరు ప్రజలకు వరంలా సీఎంఆర్ఎఫ్ చెక్కులు

**- మంత్రి పొంగులేటి చొరవతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషకిరణాలు**

పాలేరు, ఆగస్టు 16 ( నిజం చెపుతాం న్యూస్) పేదల కష్టాలు తీర్చడమే ప్రజా ప్రతినిధి నిజమైన ధర్మమని నమ్మే లితెలంగాణ రాష్ట్రరెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆ స్ఫూర్తిని మరోసారి ఆచరణలో చూపించారు. కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కూసుమంచి మండలం,పరిధిలోని సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు శుక్రవారం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... “ప్రతి నెలా పాలేరు నియోజకవర్గానికి చెందిన 400 మందికి పైగా లబ్ధిదారులకు రూ. ఒక కోటి విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంత్రి పొంగులేటి చొరవతో వస్తున్నాయన్నారు. అందులో భాగంగా కూసుమంచి మండలం, పరిధిలోని 90మంది లబ్ధిదారులకు సుమారు రూ. 30,29000/ లక్షల రూపాయల విలువ చేసే చెక్కులను అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు , కూసుమంచి మండలనాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొనడం జరిగింది.



# న్యూజిలాండ్‌లో డప్పు స్వామికి సన్మానం







**- భారతీయ సంప్రదాయ కళా వేడుకల్లో పాల్గొన్న న్యూజిలాండ్ ప్రధానమంత్రి**
**- తెలంగాణ డప్పు ప్రదర్శనను తిలకించిన న్యూజిలాండ్ ప్రధానమంత్రి**
**- డప్పు కళాకారులను సన్మానించిన ప్రధానమంత్రి**
**- జానపద కళాకారుల సంఘం డప్పు స్వామి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 16 (నిజం చెపుతాం)న్యూజిలాండ్ లో నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ మరియు భారతీయ సంప్రదాయ కళా వేడుకల్లో పాల్గొన్న న్యూజిలాండ్ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ , ఈయన ఆగస్టు 16వ తేదీన,, డ్యూ డ్రాప్ ఈవెంట్ స్టేడియంలో జరిగిన,, జరిగిన తెలంగాణ డప్పు ప్రదర్శనను తిలకించి ప్రదర్శన అనంతరం కళాకారులతో ఫోటోలు దిగారు న్యూజిలాండ్ ప్రైమ్ మినిస్టర్ క్రిస్టోఫర్ లాక్సన్, డప్పు కళాకారుల నృత్యానికి తను కూడా కళాకారులతో కలిసి నృత్యం చేశాడు, ఈ డప్పు నృత్యాన్ని డాక్టర్ డప్పు స్వామి, ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్ ఒగ్గు కళాకారుల రవికుమార్ అశోక్ పేరిణి కళాకారులు రాజ్ కుమార్ సంతోష్ ప్రదర్శనను చూసి, సంతోషాన్ని వ్యక్తం చేశాడు మళ్లీ మిమ్మల్ని పిలిపిస్తా అని మాట ఇచ్చారు,, ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించిన న్యూజిలాండ్ ఇండియా కాన్సులేట్ జనరల్ డాక్టర్ మదన్మోహన్ శెట్టి, సిడిఎస్ ఫౌండేషన్ చారుదాస్, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, న్యూజిలాండ్ సెంట్రల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కళ్యాణ్ రావు,, తెలంగాణ కళారూపాలను ఇక్కడ వినిపించే అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికి, డాక్టర్ మామిడి హరికృష్ణ సార్ కి కృతజ్ఞతలు, ఓ పల్లెలో కొట్టిన కళారూపాలకు అంతర్జాతీయ వేదిక మీద అవకాశం కల్పించిన నిర్వాహకులకు కూడా ధన్యవాదాలు.

# చెన్నారావుపేట మండలంలో భారీ వర్షా ప్రభావం



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 16(నిజం న్యూస్) నిన్న కురిసిన భారీ వర్షాల కారణంగా చెన్నారావుపేట మండల పరిధిలోని ముగ్ధంపురం వంతెన పైకి వరద నీరు ప్రవహించింది. దీంతో నెక్కొండ %-% నర్సంపేట ప్రధాన మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.పరిస్థితిని గమనించిన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసులు వాహనాలను నిలిపివేసి, ప్రజలు ఎలాంటి ప్రమాదం జరగకుండా తగు జాగ్రత్త చర్యలు చేపట్టారు. అధికారులు వరద పరిస్థితిని క్షుణ్ణంగా పర్యవేక్షిస్తూ, ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

**- జులై నెలలో 29 ఎల్‌ఓసిలు 239 సిఎంఆర్ చెక్కులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 16 (నిజం చెపుతాం)వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గారు నియోజకవర్గ పరిధిలోని నిరుపేదల ఆరోగ్యానికి అండగా నిలుస్తున్నారు.ఆర్థిక స్తోమత లేక తాము మెరుగైన వైద్యం చేయించుకోలేకపోతున్నామని తనను ఆశ్రయించిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం తరఫున వారి చికిత్సకు సరిపోయేంత ఎల్ ఓ సిలను మంజూరు చేయించి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. జూలై నెల 30 రోజుల్లో రోజుకో ఎల్ వో సి చొప్పున 29 ఎల్ వో సిలను మంజూరు చేయించారు.అదేవిధంగా జులై నెలలో రూ. 68 లక్షల 80 వేల విలువగల 239 సీఎంఆర్ఎఫ్ చెక్కులను సైతం ఎమ్మెల్యే మంజూరు చేయించారు.ఈ సందర్భంగా ఆయన రేవల్లి మండలం నాగపూర్ గ్రామానికి చెందిన కల్వకోలు సత్యం గారూ మెరుగైన వైద్యం చేయించుకునేందుకు రూ. 5లక్షలు, ప్రస్తుతం మరో రూ.3 లక్షలు మొత్తం రూ. 8 లక్షల విలువగల ఎల్ఓసి నీ ఎమ్మెల్యే బాధిత కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీలకతీతంగా తన, మన బేధం లేకుండా ఆపదలో ఉన్నానంటే ఆయన ఆలోచించకుండా అపన్న హస్తము అందిస్తూ వస్తున్నారు.ఈ విధంగా ఒక్కో నెలలో రోజుకు ఒకటి, రెండు %బాజ% లను,300 నుంచి 400 సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయిస్తూ నిరుపేదల ఆరోగ్యాభివృద్ధికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఎంతో తోడ్పాటును అందిస్తున్నారని నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తెలంగాణ రాష్ట్ర నాల్గవ మహాసభలో పోస్టర్ ఆవిష్కరణ

తొర్రూరు ఆగస్టు 16(నిజం చెప్పుతాం) హైదరాబాద్ మేడ్చల్ జిల్లాలోని గాజులరామారం లోని మహారాజ ఫంక్షన్ హాల్ లో ఆగస్టు 20 - 22 వరకు జరగనున్న సిపిఐ రాష్ట్రమసభల సందర్భంగా ఈరోజు తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోడపత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా గౌరవ అధ్యక్షులు హెూమ బిక్షపతి, సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ ఆవిష్కరించారు. స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్న పార్టీగా శత జయంతి ఉత్సవాలను జరుపుకుంటున్న భారత కమ్యూనిస్టు పార్టీ పేద ప్రజల పక్షాన కార్మికుల పక్షాన, రైతాంగ సమస్యల పైన అనేక పోరాటాలను కొనసాగిస్తుందని. పునరుద్ఘాటించారు.కార్మిక, కర్షక, ఆదివాసుల హక్కులకు భంగం కలిగించే విధివిధానాలను ఎప్పటి కప్పుడు సుదీర్ఘంగా ఉద్యమాలను కొనసాగిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని తెలియజేశారు. రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన ఈ



కార్యక్రమంలో తొర్రూరు మండలం సహాయ కార్యదర్శి గణపురం లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి ముద్రబోయిన వెంకన్న, మండల నాయకులు వీరన్న, వెంకన్న, కుమారు, మల్లయ్య, సాయిలు తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 22న మేడ్చల్ లో జరిగే సిపిఐ పార్టీ రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయండి.

బయ్యారం:ఆగస్టు.16.(నిజం చెపుతాం)ఈ నెల 20,21,22న మేడ్చల్ లో జరగనున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్లను శనివారం సిపిఐ బయ్యారం మండల సమితి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.రాష్ట్ర మహాసభలలో తెలంగాణలో జాతీయ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చిస్తారన్నారు.రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి రానివ్వకుండా పోరాడాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు.తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఎక్కువ ఎమ్మెల్యే సీట్లలో పోటీ చేయడానికి ఇప్పటినుండే పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చేస్తామన్నారు. రాష్ట్రంలో రానున్న మున్సిపాలిటీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలవడానికి కార్యకర్తలని సన్నద్ధం చేస్తారన్నారు.రాష్ట్ర మహాసభల్లో దేశంలో బిజెపి మోడీ అరాచకాలను ఎలా తిప్పి కొట్టాలో కార్యకర్తల్ని సన్నద్ధం చేస్తారన్నారు,తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలకు దిశా నిర్దేశం



చేస్తారన్నారు.ఈ మహాసభలలో జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్,నాదెండ్ల పద్మ,కలింగ రెడ్డి,వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన మిర్చి బజ్జి

జడ్చర్ల ఆగస్టు 16, (నిజం చెపుతాం)వేడి వేడిగా ఉన్న బజ్జీ.. ఓ వ్యక్తి ప్రాణాన్నేబలితీసుకుంది. బజ్జీ తింటుండగా.. ఓ వ్యక్తిని మృత్యువు బలితీసుకుంది. గొంతులో బజ్జీ ఇరుక్కుని ఊపిరి ఆడకపోవడంతో 55 ఏళ్ల వ్యక్తి మరణించాడు. ఈ సంఘటన శుక్రవారం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు కుటుంబ సభ్యుల కథనం ప్రకారం శుక్రవారం రాత్రి గ్రామంలోని ఓ హెూటల్ వద్ద గ్రామానికి చెందిన బాల్ రామ్ (55) వేడివేడి బజ్జీలు తింటుండగా గొంతులో మిర్చి బజ్జీ అడ్డుపడడంతో ఊపిరాడక కింద పడిపోయాడు. గమనించిన గ్రామస్తులు వెంటనే జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు.



# గుండెపూడి గ్రామంలో భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 16 నిజం న్యూస్ మరిపెడ మండలం గుండెపూడి గ్రామంలో భక్తి శ్రద్ధలతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇందూ జ్ఞాన వేదిక ప్రబోధ సేవా సమితి గుండెపూడి కమిటీ ఆధ్వర్యంలో గ్రామ బస్టాండ్ సెంటర్ వద్ద పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు."ఈ సృష్టికి ఆధారమైన దేవదేవుడు మనిషి రూపంలో భూలోకానికి అవతరించి, భగవద్గీత రూపంలో మానవాళికి జ్ఞానాన్ని అందించాడనే స్మృతిగా ప్రతి సంవత్సరం జన్మాష్టమిని జరుపుకుంటాం" అని కుమారస్వామి వివరించారు.ఆగస్టు 16 నుండి 20 వరకు ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హెూమాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఉట్టి కొట్టు వేడుకలు, స్వామి ఊరేగింపు వంటి విశిష్ట కార్యక్రమాలు గ్రామమంతా భక్తి శోభను నింపనున్నాయి.ఈ వేడుకల్లో కేవలం ఆధ్యాత్మికత మాత్రమే కాదు,ఎంతో జ్ఞానార్థకమైన సందేశాలు కూడా ఉన్నాయని, వాటిని



ప్రజలకు వివరిస్తూ అవగాహన కల్పిస్తామని నిర్వాహకులు తెలిపారు. గ్రామస్థులు, పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణుడి దివ్య లీలలను స్మరించాలంటూ పిలుపునిచ్చారు.

# మండల రైతులకు యూరియా కష్టాలు...

## -గ్రోమోర్ షాపు తెరవక ముందే క్యూలైన్లో రైతుల చెప్పులు.

బయ్యారం:ఆగస్టు.16.(నిజం చెపుతాం)బయ్యారం మండలంలో వర్షాల ఆధారంగా పోడు సాగు భూములలో ఏజెన్సీ రైతులు సుమారుగా 10 నుంచి 15 వేల ఎకరాలు మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు.దీనికి రైతులు పంటకు యూరియా కోసం మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల షాపు నందు షాపు తెరవకముందే ఉదయం నుండి రైతులు తమ చెప్పులను క్యూ లైన్ లో ఉంచి యూరియా కోసం రైతులు పెద్ద సంఖ్యలో పడిగాపులు కాస్తున్నారు.దీనిపై ఏవో రాంజీ వివరణ కోరగా కొంతమంది రైతులు,దళారి వ్యాపారులు తమకు కావలసిన యూరియా కంటే ఎక్కువ మొత్తంలో యూరియాను నిలువ చేస్తున్నారని,అలా నిల్వ చేసిన యూరియా దళారులు ఎక్కువ రేట్లకు అమ్ముతుండటం వలన యూరియా కృత్రిమ కొరత




ఏర్పడుతుందని,యూరియా దొరకదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,యూరియా కావలసినప్పుడు తీసుకుంటే ఏ ఇబ్బంది ఉండదని తెలిపారు.ఈ సందర్భంగా రైతులు నానో యూరియాను యూరియాకు ప్రత్యామ్నాయంగా వాడకంపై దృష్టి సారించాలన్నారు.

# సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి...

## - సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బోల్లం అశోక్.

తొర్రూరు ఆగస్టు 16(నిజం చెప్పుతాం)ఆగస్టు 22,23 తేదీలలో తొర్రూరు మండల కేంద్రంలో తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే సిపిఎం పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం పార్టీ మండల కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మార్క సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బోల్లం అశోక్ మాట్లాడుతూ, తొర్రూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ జిల్లా స్థాయి శాఖ కార్యదర్శిల శిక్షణ తరగతులను జిల్లాలో అన్ని మండలాలలో ఉన్నటువంటి జిల్లా నాయకత్వం, శాఖ కార్యదర్శిలు అందరూ హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. బిజెపి ప్రభుత్వం మతం, మత విశ్వాసాల పేరుతో పరిపాలన కొనసాగిస్తుందని వారు అన్నారు. దేశంలో ఇప్పటికే అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందని, బీహార్ లో 65 లక్షల ఓట్లను అక్రమంగా ఎలాంటి ఆధారాలు లేకుండా కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఉపయోగించుకొని ఓట్లను తీసివేసి ప్రజల హక్కులను, ప్రజాస్వామ్య విలువలను అవహేళన చేస్తున్నారని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల కోసం అసెంబ్లీ లోఏకగ్రీవంగా తీర్మానం చేసి పంపిస్తే కేంద్ర ప్రభుత్వం మాత్రం బీసీ రిజర్వేషన్లను ఒప్పుకుంటానికి సిద్ధంగా లేకపోవడం చాలా విడ్డూరమని వారు అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఒక న్యాయం,




మిగతా రాష్ట్రాలలో ఒక న్యాయమా అని వారు ప్రశ్నించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఇప్పటికే బీసీ రిజర్వేషన్లు అమలు చేయడం జరిగింది. బీసీ రిజర్వేషన్లు ముస్లిం లు కూడా ఉన్నారు కాబట్టి మేము ఒప్పుకోవడం లేదు అని అనడం ఎంతవరకు సమంజసం అని వారు ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. బిజెపి పార్టీ మత విశ్వాసాలను, మూఢవిశ్వాసాలను తిప్పికొట్టాలంటే నాయకులకు తరఫీదు అవసరమని ఇలాంటి రాజకీయ శిక్షణ తరగతులు నాయకత్వాన్ని చైతన్యం కావడానికి ఉపయోగించుకోవాలి వారు అన్నారు. ఆగస్టు 22 23 తేదీల్లో తొర్రూరు పట్టణ కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎం డి యాకుబ్, మండల నాయకులు డొనక దర్గయ్య, జమ్ముల శ్రీను, నాగన్న, సోమిరెడ్డి, తాళ్ల వెంకటేశ్వర్లు, సాయిమల్లు, ఉమగాని యాకయ్య, ధరావత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న గౌడ్ ఆశయాలను కొనసాగిద్దాం..

## - బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్

జడ్చర్ల ఆగస్టు 16, (నిజం చెపుతాం)స్వాతంత్ర సమరయోధులు, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, కార్మిక నేత స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న గారి జయంతి సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా కార్యాలయంలో బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ వివిధ కుల సంఘ నాయకులు,పెద్దలు, విద్యార్థి సంఘ నాయకులతో కలిసి ఘనంగా జయంతి నివాళులు అర్పించడం జరిగింది..ఈ సందర్భంగా శ్రీనివాస్ సాగర్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న ఆశయాలను కొనసాగిస్తూ ముందుకెళ్లాలని, భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ అని పిలిపించుకునేంత గౌరవం దక్కించుకున్న వ్యక్తి గౌతులచ్చన్న అని, అనేకమంది జాతీయ నాయకులతో కలిసి స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొని చాలా నెలలుగా జైలు జీవితం గడిపిన గొప్ప కార్యదీక్షపరుడు సర్దార్ గౌతు లచ్చన్న అని వారు కొనియాడారు..చిన్న రాష్ట్రాలు కావాలని, మరి చెన్నారెడ్డి తో కలిసి ప్రత్యేక తెలంగాణ కొరకు చేతులు కలిపి తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని వివరిస్తూ ఒక పుస్తకం కూడా రాసిన వ్యక్తి అని, రాత్రి పాఠశాలలు నిర్వహించి బడుగు వర్గాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసిన వ్యక్తి అని, అంటరానితనంపై పోరాడుతూ హరిజనసులకు దేవాలయాలలో ప్రవేశం కొరకు




కృషి సలిపిన వ్యక్తి లచ్చన్న అని శ్రీనివాస్ సాగర్ తెలిపారు..స్వాతంత్ర ఉద్యమంలో పోరాట యోధునిగా ఎన్నో ఉద్యమాలు నడిపాడని, జమీందారీ వర్గాల వ్యతిరేక వీరునిగా ప్రజా హృదయాలలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి అని అన్నారు..ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్, వడ్డెర సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రయ్య, జాంగ్ర సంఘం జిల్లా మాజీ అధ్యక్షుడు మహేందర్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు పురుషోత్తం, రజక సంఘం నూతన అధ్యక్షుడు దుర్గేష్, రజక సంఘం పట్టణ అధ్యక్షుడు మల్లేష్, బిసి విద్యార్థి సంఘం మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు దోమ వెంకటేష్ పద్మశాలి సంఘం జిల్లా ప్రచార కార్యదర్శి సుకుమార్, గౌడ సంఘం నాయకులు వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు...

# ఆర్ ఎఫ్ సిఎల్ అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం





ఖీఎరామగుండం ఆగస్టు 16, (నిజం న్యూస్) తెలంగాణాలో..యూరియా కొరత సృష్టించడానికి కేంద్రప్రభుత్వం కుట్ర పన్నుతుందని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆరోపించారు.పెద్దపల్లి జిల్లా రామగుండం ఎరువుల కర్మాగారంను సందర్శించారు.అమోనియా ఫ్లాంట్ లో తరుచు.. సాంకేతిక లోపాలు తలెత్తున్నాయని,నాణ్యత లోపంతోనే అమోనియా లీకేజ్ అవుతుందని, రామగుండం ప్రజలు అణుబాంబు క్రింద దినదిన గండంగా.. బ్రతుకుతున్నారని అన్నారు.నాసిరకం పైపు లైన్ తో యూరియా కొరత ఏర్పడుతుందన్నారు.రైతులు నాట్లు వేసి,యూరియా కొరకు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.ఇప్పటికి నాలుగుసార్లు షెడ్ డౌన్ చేసి,యూరియా ఉత్పత్తి కి ఆటకం కలిగిస్తున్నారని ఆరోపించారు.తెలంగాణాకు 50 శాతం యూరియా ఇవ్వవలసి ఉండగా,ఇప్పుటి వరకు యూరియా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయటం సరైంది కాదన్నారు.వీర్లపల్లి గ్రామాన్ని తరలించాలని విజ్ఞప్తి చేసిన పట్టించుకోవటం లేదన్నారు.రామగుండం ఎరువుల కర్మాగారం లో జరుగుతున్న అవినీతి పై సిబిఐ కి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు.రసాయనాలు ఎరువుల శాఖమంత్రిని కలిసి రామగుండం ఎరువుల కర్మగారంలో.. సమస్యల పై వివరించనున్నట్లు చెప్పారు.ఎరువుల కర్మాగారంలో సమస్యలపై,సిఇఓ అలోక్ సింఘాలకు వినతిపత్రం అందజేశారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు,అధికారులు పాల్గొన్నారు



# ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘాల పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం.

## -సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి.

బయ్యారం:ఆగస్టు.16.(నిజం చెపుతాంరాష్ట్రంలో ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గం పదవీ కాలం పొడిగింపు పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బయ్యారం సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతు



పీఏసీఎస్ పదవీ కాలం మరో ఆరు నెలలు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.అందుకు కృషి చేసిన డిప్యూటీ సీఎకం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు మరి కొంత కాలం సేవ చేసే అవకాశం కల్పించారని పేర్కొన్నారు.

# చెరువులను తలపిస్తున్న మార్కండేయ కాలనీ వీధులు




రామగుండం ఆగస్టు 16, (నిజం న్యూస్) మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా నిలిచిపోయిన వర్షపు నీరు.పన్నుల వసూల్లో ఫస్ట్, సౌకర్యాల విషయంలో లాస్ట్.నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేసిన సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కనకరాజ్.రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మార్కండేయ కాలనీ వీధులన్నీ జలమయమై మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా నిలిచాయని సిపిఐ నగర కార్యదర్శి కామ్రేడ్ కె.కనకరాజ్ అన్నారు.నిలిచిన నీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...మార్కండేయ కాలనీ పాత 26 వ,డివిజన్ కొత్త 49 వ,డివిజన్ లోని బి సి హాస్టల్ లైన్ లో అధికంగా నీరు నిలిచిపోవడం వల్ల చెరువును తలపించే విధంగా ఉందని,అట్టి వర్షపు నీరు ఇళ్లల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని అన్నారు. మార్కండేయ కాలనీ వీధుల దుస్థితి పై మున్సిపల్ అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా పట్టించుకున్న పాపాన పోలేదనీ అన్నారు. వర్షపు నీరు వరదలా వచ్చి నిలవడం వల్ల ప్రజలు అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఇదే వీధిలో నూతనంగా నిర్మించిన పెద్ద కాలువకు సైడ్ వాల్ నిర్మించారని సైడ్ వాల్ కు రంధ్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల సైడ్ వాల్ వద్ద వర్షపు నీరు మోకాళ్ళ లోతు నిలిచిపోయాయని అన్నారు.బీసీ హాస్టల్ లైన్ లో రోడ్డు గుంతలుగా మారు మారి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వీధి ప్రజలకు మీరు నిలిచి నిలిచిపోవడం వల్ల ఏ గుంత ఎక్కడుందో తెలియక వాహనదారులు పడిపోతున్నారని కనీస రోడ్డు సౌకర్యం కల్పించలేని దుస్థితిలో పాలకులు,అధికారులు ఉన్నారని అన్నారు.కార్పొరేషన్ పరిధిలో లక్ష్మీ నగర్ తర్వాత అత్యధిక పన్నులు వసూలు చేస్తున్న ప్రాంతం మార్కండేయ కాలనీ అని సౌకర్యాలు మాత్రం అత్యల్పంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.డివిజన్లో కనీసం వీధి దీపాలు లేవని ఏదైనా ప్రాబ్లం ఉండి లైట్ల కోసం అధికారులకు తెలియజేస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.డివిజన్ లో రాత్రి సమయంలో.. చీకటిగా ఉండి కూడా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు.మార్కండేయ కాలనీ పరిధిలో ఉన్న అన్ని వీధులలో కనీస సౌకర్యాలు కల్పించకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తే సిపిఐ ప్రజల సహకారంతో ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని,కనక రాజ్ హెచ్చరించారు.ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి డివిజన్ లోని సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# బోరు వేయించిన కౌన్సిలర్



జడ్చర్ల ఆగస్టు 16, (నిజం చెపుతాం) 13వ వార్డ్ రంగారావు తోట దగ్గర కాలనీవాసులకు నీటి ఇబ్బంది ఉండకుండా మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారం తో ఆ ఏరియాలో బోరు వేయించిన కౌన్సిలర్ నందకిషోర్ గౌడ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు జయరాజ్ ,బోరవెల్లి సాయిరాం , కాలనీవాసులు శేఖర్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## బంజారా సేవాసంతి స్కూల్ సిఎండి బలరాం సందర్శన




గార్ల, ఆగస్టు 16, నిజం న్యూస్: - మండల కేంద్ర గార్ల లోని బంజారా సేవా సమితి వ్యవస్థాపకులు తేజావత్ జోగురాం ఆధ్వర్యంలో పేద విద్యార్థుల కొరకు నిర్మించినటువంటి బంజారా సేవా సమితి స్కూలును, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్ కుటుంబ సభ్యులతో ఆగస్టు 16న సందర్శించడం జరిగింది. పేద విద్యార్థులు విద్యనుభ్యశించుతున్న సేవా సమితి స్కూలుకు మూడు గదులు నిర్మాణం చేపట్టినటువంటి వాటిని చైర్మన్ మరియు సీఎం డి బలరాం ప్రారంభించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి, మాట్లాడుతూ, వివరాలు తెలుసుకుంటూ, విద్యార్థులు విద్యను అభ్యసించి, భవిష్యత్ తరాలకు ఉపయోగపడాలని, సామాజిక కార్యక్రమాల్లో ప్రజలకు నిత్యము అందుబాటులో ఉంటూ భవిష్యత్తులో పేద ప్రజలకు సేవలు అందించాలని, బలరాం అన్నారు. బలరాం కుటుంబ సభ్యులతో పాటు సంబంధిత అధికారులు అజ్మీర తుకారాం తదితరులు మరియు స్కూల్ హెడ్మాస్టర్ సేన టీచర్స్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.

# తొర్రూరు మురళీకృష్ణ మందిరం లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి



తొర్రూరు టౌన్ ఆగస్టు 16(నిజం చెప్పుతాం) తొర్రూర్ శ్రీ మురళీకృష్ణ మందిరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీకృష్ణునికి అభిషేకాలు చేసినారు మురళీకృష్ణ మందిరం అధ్యక్షులు మోహన్ రెడ్డి మరియు జమున రమేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణుడు జన్మదిన వేడుకలు భజన కీర్త నలు నందన ఉత్సవములు ఊట్లు కొట్టు కార్యక్రమాలు ఘనంగా జరిగాయి ఓం నమో భగవతే వాసుదేవాయ

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



జడ్చర్ల ఆగస్టు 16 (నిజం చెపుతాం ) జడ్చర్ల మండలం వ్యాప్తంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి వెంకటేశ్వర కాలనీ సాయి నగర్ కాలనీ సరస్వతి కాలనీలో జరుపుకోవడం జరిగిందికృష్ణాష్టమి, లేదా జన్మాష్టమి, శ్రీ కృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని జరుపుకునే ఒక ముఖ్యమైన హిందూ పండుగ. ఈ సంవత్సరం, ఆగస్టు 16, 2025 న కృష్ణాష్టమి జరుపుకుంటారు. ఈ రోజున, భక్తులు ఉపవాసం ఉంటారు, ప్రత్యేక పూజలు చేస్తారు, మరియు శ్రీ కృష్ణుడిని స్తుతిస్తూ ప్రార్థనలు చేస్తారు. కృష్ణాష్టమి ప్రాముఖ్యత:శ్రీకృష్ణుడి జననంకృష్ణాష్టమి శ్రీ విష్ణువు యొక్క ఎనిమిదవ అవతారమైన శ్రీ కృష్ణుడి జన్మదినాన్ని సూచిస్తుంది. ధర్మం మరియు న్యాయం:శ్రీ కృష్ణుడు ధర్మం మరియు న్యాయం యొక్క మార్గాన్ని అనుసరించమని బోధించాడు. భక్తిఈ రోజున, భక్తులు శ్రీ కృష్ణుని పట్ల తమ భక్తిని చాటుకుంటారు. జరుపుకునే విధానం:ఉపవాసం:చాలామంది భక్తులు ఉపవాసం ఉంటారు, కొన్ని ప్రాంతాల్లో పండ్లు, పాలు, పెరుగు వంటి వాటిని మాత్రమే తీసుకుంటారు.పూజ:దేవాలయాలు మరియు ఇళ్లలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు చేస్తారు.జాగరణ:కొందరు రాత్రంతా జాగరణ చేసి, కృష్ణుడిన స్తుతిస్తూ ఉంటారు.నృత్యాలు మరియు పాటలు:సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, పాటలు ఉంటాయి. తెలుగు రాష్ట్రాల్లో కృష్ణాష్టమి:హైదరాబాద్:భాగ్యనగరవాసులు హైదరాబాద్‌లోని ఇస్కాన్ ఆలయం వంటి కృష్ణ దేవాలయాలను సందర్శిస్తారు.ఇతర ప్రాంతాలు:రాష్ట్రవ్యాప్తంగా, ప్రజలు తమ ఇళ్లలో, ఆలయాలలో కృష్ణాష్టమి వేడుకలు జరుపుకుంటారు.ఆలయాలు:కృష్ణాష్టమి రోజున, భక్తులు కృష్ణుడి ఆలయాలకు వెళ్లి పూజలు చేస్తారు.

# సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ఘనంగా ఆవిష్కరణ



మహబూబాబాద్, టౌన్ రిపోర్టర్,ఆగస్టు,16 (నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శనివారం రోజున ఎంతో ఘనంగా సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది మహబూబాబాద్ జిల్లాలో ఉన్న గౌడ్ అన్నలు అందరూ కలిసి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి ఎంతో కృషి చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి మాజీ ఎంపీ కవిత రాజ్యసభ సభ్యుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ 17వ శతాబ్దానికి చెందిన సర్వాయి పాపన్న కిలాసపురంలో 1650 సంవత్సరములో పుట్టాడు తండ్రి ధర్మన్న చిన్న వయసులోనే మరణించగా తల్లి సర్వాయి పాపన్న సంరక్షించింది తాను ఎదుగుతున్న కాలంలో అసమానతులను అణిచివేతలను అవమానాలను ఎన్నో ఎదుర్కొన్నాడు కులమత బేధం లేకుండా అణిచివేతలకు గురవుతున్న బడుగు బలహీన పేద బిడ్డలను తన మనసులో ఉంచుకొని దొరల మీద ఆనాటి నిజాం పరిపాలన మీద పెత్తందారుల మీద ఉద్యమం ప్రారంభించాడు ఆ ఉద్యమం 12 మందితో మొదలుపెట్టి 12,000 మంది గా సమకూర్చబడ్డారు ఈ సామ్రాజ్యంలో సమానత్వం కావాలని దొరల గడీల ముందర కాపలదారులుగా ఉండొద్దని చేస్తున్న తన ప్రజల మీద మక్కువతో ఉద్యమాన్ని ప్రారంభించాడు తనదైన శైలిలో ఎటువంటి ధనము లేకున్నా భూములు లేకున్నా ఆస్తులు లేకున్నా చరిత్రలో పోరాట యోధుడిగా వీరుడిగా గోల్కొండ కోట మీద తన జెండానెత్తాడు రాజకీయ అధికారం కోసం ఎంతో కొట్లాడి బడుగు బలహీనులకు రాజ్యాధికారం దక్కాలని ఎంతో కృషి చేశాడు అంతటి మహానుభావుడు మన సర్వాయి పాపన్న ఎంతో గొప్ప వీరుడు కులానికి మతానికి వర్గానికి ప్రాంతానికి అతీతంగా బలహీనులందరి కోసం బలంగా యుద్ధం చేశాడు అటువంటి గొప్ప మహనీయుని విగ్రహం ఈ మానుకోట ప్రాంతంలో నా చేతుల మీదుగా ఆవిష్కరించడం నా జీవిత ధన్యం గత ప్రభుత్వంలో ఎన్నోసార్లు గౌడ్ అన్నలు సర్వాయి పాపన్న విగ్రహం పెట్టాలని ఎన్నిసార్లు అడిగినా 10 ఏళ్ల కాలంలో ఏనాడు పట్టించుకోలేదు కానీ నా దృష్టికి రాగానే వెంటనే స్పందించి ఆ మహానుయిని విగ్రహాన్ని ప్రతిష్టించడానికి ఈ ప్రజా ప్రభుత్వంలో కల నెరవేరింది గౌడ్ అన్నలు కోరిన విధంగా మానుకోట జిల్లాలో కొంత స్థలాన్ని సేకరించి సర్వాయి పాపన్న పేరు మీద ఆడిటోరియాన్ని కట్టడానికి కృషి చేస్తాను గీత కార్మికులు ప్రభుత్వం ఇచ్చే కాటమయ్య కిట్లను సద్వినియోగం చేసుకోవాలి ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా వాటిని ఉపయోగించండి అకస్మాత్తుగా ఎటువంటి ఇబ్బంది తాటి చెట్టు ఎక్కినప్పుడు కలిగిన ఆ కిట్టు మిమ్మల్ని కాపాడుతుంది ఇంకా ప్రభుత్వము నుండి వచ్చే నిధులను మీకు అందజేస్తాము గౌడ్ అన్నలు అధైర్య పడవద్దు మీ వృత్తిని కొనసాగించాలని కోరుతున్న. ఈ విధంగా గౌడ్ అన్నలను ఎమ్మెల్యే మురళి నాయక్ ప్రోత్సహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు జేరిపోతుల వెంకన్న సిపిఐ నాయకుడు విజయ సారథి రెడ్డి కల్లుగీత కార్మికులు ఇతర కులస్తులు ఇతర నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే దుగ్యాల సేవలు అభినందనీయం

### -తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి



తొర్రూరు ఆగస్టు 16(నిజం చెప్పుతాం)చెన్నూరు (పాలకుర్తి) మాజీ ఎమ్మెల్యే దివంగత నేత దుగ్యాల శ్రీనివాసరావు సేవలు అభినందనీయమని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో దుగ్యాల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు వెల్తూరి మల్లేశం, సభ్యులు మిట్టకోల లక్ష్మణ్ ల ఆధ్వర్యంలో నిర్వహించినమహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామ సహాయం కిషోర్ రెడ్డి లతో కలిసి ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో వేలకోట్ల రూపాయలు తెచ్చి తొర్రూరు, పాత చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన మహానీయుడని అన్నారు. నియోజకవర్గంలోని గ్రామాలు, తండాలకు రోడ్లు,తొర్రూరులో జూనియర్ సివిల్ కోర్టు, డిగ్రీ కళాశాల,మున్సిపాలిటీ భవనం, సెంట్రల్ లైటింగ్ లాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేశారని, రైతుల కోసం సబ్ స్టేషన్ ల నిర్మాణానికి కృషి చేశాడని కొనియాడారు. దుగ్యాల లాంటి మంచి నాయకున్ని ఈ ప్రాంత ప్రజలు కోల్పోయారని అన్నారు. ఆయన ఆశ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.సుమారు 800 మందికి అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షులు సుంచు సంతోష్, ఏఎంసీ వైస్ చైర్మన్ గుగులోత్ బట్టు నాయక్, మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, దేవరకొండ శ్రీనివాస్, నలుగురి రామలింగం, చిట్టిమల్ల మహేష్, వేల్పుల ఐలయ్య,అంగన్వాడీ టీచర్లు శైలజ, సుకన్య, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

# అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 16 ,(నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఉదయం చంద్రుగొండ మండలం బెండాలంపాడు గ్రామంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు, అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈనెల 21వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పర్యటించి, ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో ఈ సమీక్షా సమావేశం నిర్వహించారు.కలెక్టర్ మాట్లాడుతూ %-%ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. సభాస్థల నిర్మాణం, వేదిక రూపకల్పన, అతిథుల కూర్చునే సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, రవాణా, పారిశుధ్యం, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరం, అగ్నిమాపక సిబ్బంది, భద్రతా చర్యలు వంటి అంశాలను నిర్దేశిత సమయానికి పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు శాఖ ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఉన్నత ప్రమాణాలతో ఉండాలని, ఎక్కడా చిన్నపాటి లోపం చోటుచేసుకోకుండా శాఖల అధికారి స్థాయి నుండి ఫీల్డ్ స్థాయి సిబ్బంది వరకు జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ, విద్యుత్ సరఫరా, తాగునీటి సదుపాయాలు నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ %-%ముఖ్యమంత్రి పర్యటన సందర్భంలో సమగ్ర భద్రతా చర్యలు చేపడతామని, హెలిప్యాడ్ ప్రదేశంలో ముఖ్యమంత్రి కాన్వాయ్ మినహాయించి వేరే వాహనాలకు అనుమతి ఇవ్వకూడదని స్పష్టం చేశారు. ప్రతి విభాగం అధికారులు తమ తమ బాధ్యతలను సమయానికి పూర్తి చేసి, సమన్వయంతో పనిచేస్తే పర్యటనలో ఎటువంటి ఆటంకం కలగదని సూచించారు.ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ %-%ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. బెండాలపాడు గ్రామంలో జరిగే సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీతో కలిసి పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు శ్రద్ధ వహించాలని కోరారు.అనంతరం కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే కలిసి బెండాలపాడు, చంద్రుగొండ, దామరచర్ల, మద్దుకూరు గ్రామాలలోని సభాస్థలి, హెలిప్యాడ్, వాహనాల పార్కింగ్ ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

